
2లో...

## బంగారు తెలంగాణ కేసీఆర్‌తోనే సాధ్యం

రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 13, డిసెంబర్ 2022 16 పేజీలు




2 లో..



## ఆదాయమే లక్ష్యంగా ..

# కల్తీ



కొంత మంది వ్యాపారులు స్థానికంగా తినుబండరాలు (ఆహార) ప్యాకెట్లను చిన్నచిన్న దుకణాల్లో విచ్చలవిడిగా అమ్మకాలు సాగిస్తున్నారు. ప్రధానంగా చిన్నపిల్లల చిరుతిండ్లుకు సంబంధించి కాలం ముగిసిన ఆహార పదార్థాలను అమ్ముతున్నట్లు ఆరోపణలున్నాయి. ఆదాయమే లక్ష్యంగా అన్నింటిలోనూ కల్తీ చేస్తూ అందినకాడికి దోచకుంటున్నారని విమర్శలు గుప్పుమంటున్నాయి. పసిపిల్లల అరోగ్యాలకు ప్రమాదం

**కాలం చెల్లిన తినుబండరాలతో ఆరోగ్యం కరాబు**

**పెద్దవారిని సైతం ఆకర్షించేలా అందమైన ప్యాకెట్లు**

**బ్రాండెడ్ కంపెనీల పేరుతో నకిలీ ఆహార పదార్థాలు**

ప్రభాతవార్త ప్రతినిధి, సూర్యాపేట

ఆహార పదార్థాల్లో కల్తీతో అనారోగ్యం బారిన పడేవారి సంఖ్య రోజురోజుకూ ఎక్కువైపోతోంది. ఆహార పదార్థాల విషయంలో జాగ్రత్తగా ఉండకపోతే ప్రాణాలకు పెను ప్రమాదం తప్పదని వైద్యానిపుణులు హెచ్చరిస్తున్నారు.! ఆదాయమే లక్ష్యంగా అడుగడుగునా కల్తీ జరుగుతోంది. జిల్లా వ్యాప్తంగా పలు కిరాణాలు, బేకరీల్లో ఎక్కడ చూసినా రోజుల తరబడిన కల్తీ ఆహారం అమ్ముతున్నారని కొనుగోలు దారుల నుంచి వినికిడి.



## బౌద్ధ క్షేత్రంలో అక్టోపస్ దళాల

# మాక్ డ్రిల్

నాగారం, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

రాష్ట్రంలో జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలు, బౌద్ధ క్షేత్రాలలో అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు ఎదుర్కోవలసిన విధానంపై సోమవారం ఫణిగిరి బౌద్ధ క్షేత్రంలో అక్టోపస్ దళాలు, గ్రేహౌండ్స్ దళాలు మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డిఎస్పి నాగభూషణం స్థానిక పోలీసుల సహకారంతో పర్యవేక్షించి మాట్లాడుతూ అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు ఎదుర్కోవడంలో ఆక్టోపస్, గ్రేహండ్స్ దళాలు చాకచక్యంగా వ్యవహరిస్తాయి అని అన్నారు. ప్రసిద్ధ క్షేత్రాలలో అవాంఛనీయ సంఘటన జరిగినప్పుడు ఎలా ఎదుర్కోవాలనే విధానాన్ని దృశ్య రూపంలో చూపించడం మాక్ డ్రిల్ యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆక్టోపస్ డి.ఎస్.పి రామకృష్ణ, శాంతి, సిఐ రాజేష్, ఫైర్ స్టేషన్ సీఐ శ్రీనివాస్ ఎస్సైలు జి. ముత్తయ్య, అంజిరెడ్డి, శివకుమార్, సర్పంచ్ గట్టు నరసింహారావు భౌతిక క్షేత్ర సిబ్బంది యాకయ్య వీరన్న కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రజావాణి ఆర్జీలను పరిష్కరించాలి

భువనగిరి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :

ప్రజావాణిలో వచ్చిన ఆర్టీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో 22 ఫిర్యాదులను ఆమె ప్రజల నుండి అందుకున్నారు. వీటిలో రెవెన్యు శాఖ 14, మున్సిపాలిటి 4, జిల్లా ఉపాధి కాల్పన, జిల్లా పంచాయతీ అధికారి, ఎక్సైజ్, పౌర సరఫరాల శాఖ ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ప్రజవాణి కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి భూపాల్‌రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఉపెందర్‌రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.


2లో...

## వార్షిక రుణ ప్రణాళికను ఆవిష్కరించిన కలెక్టర్

సూర్యాపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో 2023- 24 ఆర్థిక సంవత్సరానికి గాను సూర్యాపేట జిల్లా వార్షిక రుణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు రుణ ప్రణాళిక ప్రకారం వివిధ రంగాలకు రుణ సదుపాయం కల్పించవలసి ఉంటుందని కలెక్టర్ అన్నారు. సూర్యాపేట జిల్లాకు ఈ రుణ ప్రణాళిక లో మొత్తం 4,755.41 రూపాయలు


16లో...

## హరితాహారం ఓఎస్‌డిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్

# ఆదాయమే లక్ష్యంగా కల్తీ

(మొదటి పేజీ తరువాయి..)

నిత్యం స్కూల్‌కి వెళ్ళే పసిపిల్లలు తెలిసి తెలియక వివిధ షాపుల్లో అనేకంగా వివిధ తినుబండరాలు (ఆహార) ప్యాకెట్లను కొంటున్నారు. చాలా మందికి గత కొన్ని నెలలుగా వివిధ వ్యాధులతో అనారోగ్యాల బారిన పడుతున్నారని తెలుస్తోంది. దీంతో గడిచిన కొద్ది నెలలుగా మండలంలోని వివిధ పాఠశాల్లోకి పిల్లలు వెళ్లలేక పోతున్నారని విశ్వసనీయంగా తెలిసింది. కొందరైతే పిల్లలు పరీక్షలు ఉన్న కానీ తాము స్కూల్‌కు రావడంకు ఆరోగ్య సహకరించక ఇబ్బందులు పడుతున్నామని. స్వయంగా పిల్లలే స్కూల్ టీచర్లకు మేసేజ్‌లు పెట్టడం జరుగుతుంది. ఈ పై విషయంపై ఆయా పాఠశాలల్లోని ఉపాధ్యాయులు, నిర్వాహకులు పిల్లల తల్లిదండ్రులకు పలు సందార్భాల్లో సూచించినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

**పెద్దవారిని సైతం ఆకర్షించేలా అందమైన ప్యాకెట్లు**

జిల్లాలో లెక్కలేని చిన్నాచితక దుకాణాలతో పాటు కొన్ని హోల్‌సెల్ షాపుల వరకు అందులో వివిధ రకరకాల బ్రాండ్ల పేరుతో చలామణి అవుతున్న కల్తీ ఆహారం అని గ్రహించడం కొనుగోలు దారులు గుర్తించడం కష్టం. కొన్ని హోల్‌సెల్ షాపుల నుంచి మొదలు కొని ఆయా గ్రామాల్లోని చిన్నచితుకా దుకాణాల వరకు వివిధ రకరకాల అందమైన ప్యాకెట్లు దర్శనమిచేవి చిన్నారులనే కాదు పెద్దవారిని సైతం ఆకర్షిస్తాయి వారి ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టేస్తున్నాయి. ప్రయాణాల్లో కాలక్షేపం కోసం తీసుకునే ఇట్లాంటి ఆహారం ఆ తర్వాత ఒక వ్యసనంగా మారిపోతుంది చిన్నపిల్లలైతే ఈ ప్యాకెట్లను కొనివ్వనిదే స్కూల్‌కి వెళ్ళని పరిస్థితి ఏర్పడింది అంటే ఏ విధంగా వ్యసనాలకు అలవాటు పడ్డారో గ్రహించాల్సిన అవసరం ఎంతైన ఉంది.

**బ్రాండెడ్ కంపెనీల పేరుతో నకిలీ ఆహార పదార్థాలు**

పిల్లలకి ఏదో పదో చేతిలో పెడితే వాళ్లే వెళ్ళి కొరుక్కుని తెచ్చుకుంటున్న ఆహారం ఆ తర్వాత తమ పిల్లలకు తీవ్ర అనారోగ్య సమస్యలు తెచ్చిపెడుతుందన్న విషయాన్ని గమనించి తల్లిదండ్రులు ఇప్పుడు లబోదిబోమంటున్నారు. కొన్ని బేకరీల్లోకి, ఇప్పటికే వివిధ గ్రామాల్లో సందు చివర్లోని షాపుల్లోకి చేరుతోంది పలు బ్రాండెడ్ కంపెనీల పేరుతో నకిలీ ఆహార పదార్థాలు. పిల్లలకు ఎక్కడబగితే అక్కడ అందుబాటులో రావడంతో యథేచ్ఛగా అమ్మకాలు జరుగుతున్నాయి. కొన్ని బ్రాండెడ్ ప్యాకేజీ ఆహార పదార్థాలు తినడమే ఆహారానికి ఆరోగ్య సమస్యలు తెచ్చిపెడుతుందని ఆరోగ్యా సమస్యలు చెబుతుంటే అదే బ్రాండెడ్ కంపెనీల పేరుతో నకిలీ ఆహారాన్ని తయారుచేసి జనం మీదకు వదులుతున్నారు.

నిల్వ, కెమికల్స్ ఆహార పదార్థాలు ఆరోగ్యాలను దెబ్బతీస్తాయని..డాక్టర్లు పిల్లలకు రంగురంగుల ఆహార పదార్థాలను తయారుచేసి వాళ్ళు ఆకర్షిస్తున్నారు. నకిలీ ఆహార తయారీ సంస్థలు పిల్లల కోసం రకరకాల బొమ్మలను ప్యాకెట్లపై ముద్రించి వాటిని దర్జాగా అమ్మేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో పిల్లలు వాటిని తినడం ద్వారా అనేక రకాల అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. ముఖ్యంగా ప్యాకెట్స్ ఫుడ్లలో కలిసి కెమికల్స్ ఎక్కువగా రోజులు నిల్వ ఉండటానికి వాడే పదార్థాలు పిల్లల ఆరోగ్యాన్ని పూర్తిస్థాయిలో దెబ్బతీస్తాయని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు.

**కల్తీ ఆహారాన్ని నియంత్రించడంలో విఫలం.?**

నకిలీ ఆహార పదార్థాల అమ్మకాలు కొనసాగుతున్న చిన్నచిన్న షాపుల్లో పెట్టి అందంగా దండలా వేలాడ తీసే ఆహార పదార్థాలు పిల్లలను ఇట్టే ఆకర్షిస్తాయి ఇలాంటి ఆహార పదార్థాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. లేదంటే జిల్లాలో కోట్ల రూపాయల వ్యాపారం కల్తీ ఆహార పదార్థాల రూపంలో జరుగుతున్న ఎక్కడా ఏ అధికారి వీటిపై నిఘా పెట్టరు. ఎక్కడ ఎవరినీ అరెస్టు చేయరు ఎక్కడో చోట పిల్లలకు అనారోగ్యం వచ్చిందని మీడియాలో హడావిడి జరిగితే ఆ ఒక్క పూట ఆ ఒక్క వ్యాపారిపై చర్యలు తీసుకొని చేతుల దులుపుకోవడం తప్పా పూర్తి స్థాయిలో కల్తీ ఆహారాన్ని నియంత్రించడం లేదని ప్రజల్లోంచి విమర్శలు.? ప్రస్తుతం జరుగుతున్న వ్యవహారంపై కాలం చెల్లిన తినుబండాలరాల అమ్మకాలు, నకిలీ పదార్థాల నిషేధంపై అధికారులు తూతూ మంత్రంగా కొన్ని చోట్ల తనిఖీలు దాడులు అంటూ కాలక్షేపం చేస్తున్నారే? గాని తయారీ దారులపై నకిలీ ఆహారం తయారు చేస్తున్న వారిపై పూర్తి స్థాయిలో, మార్కెటింగ్ చేస్తున్న వారిపై సరైన చర్యలు తీసుకోవడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి.

# బంగారు తెలంగాణ కేసీఆర్‌తోనే సాధ్యం

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త**

రాష్ట్రంలోని అన్ని మారు మూల గ్రామాలను అభివృద్ధి పరిచి బంగారు తెలంగాణ సాధన కల కేసీఆర్ తోనే సాధ్యమని రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం నార్కట్‌పల్లి మండలంలోని అమ్మనబోలు గ్రామంలో రూ.2 కోట్ల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన 33/11 కె.వి. విద్యుత్ ఉప కేంద్ర ప్రారంభోత్స వానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించి మాట్లాడారు.ప్రతి మారుమూల పల్లెలో కూడా విద్య, వైద్యం, విద్యుత్ వంటి అన్ని సతుపాయాల కల్పనకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ రంగ అభివృద్ధిని కేసీఆర్ కు ముందు తరువాత అని చెప్పుకునే దశకు మన విద్యుత్ శాఖ చేరుకుందని , అసలు విద్యుత్ కోతలు లేని రాష్ట్రంగా వెలుగొందుతుందని ఆయన అన్నారు.రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు 51 లక్షల కొత్త విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేశామని, నార్కట్‌పల్లి మండలంలో రాష్ట్రం ఏర్పాటు నాటికి 24 వేల వ్యవసాయ కనెక్షన్లు ఉండగా నేడు 37 వేల వ్యవసాయ కనెక్షన్లు, 57 వేల గృహ వినియోగ కనెక్షన్లు ఉండగా నేడు 75,885కు చేరుకున్నాయని, మొత్తం మండలంలో కలిపి 96 వేల నుండి 1,36,000 వేల కనెక్షన్లకు చేరుకున్నాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మండల ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, అమ్మనబోలు సర్పంచ్ బద్దం వరమ్మ రా ఒరెడ్డి, ఎంపిటిసిలు , వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక రుణ ప్రణాళికను ఆవిష్కరించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి..)

కేటాయించగా వ్యవసాయ రంగానికి 2977 .23 కోట్లు వ్యవసాయ మౌలిక సదుపాయాలకు 226.64 కోట్లు వ్యవసాయ అనుబంధితరంగాలకు 774.65 కోట్లు, సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకు 457.3 9 కోట్లు, విద్యారంగమునకు 36 కోట్ల గృహ రుణాలకు 180 కోట్లు, పునరుత్పాదక శక్తి రంగానికి 678.25, కోట్లు సామాజిక మౌలిక సదుపాయాలకు 357 కోట్లు కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. గత సంవత్సరంలో సూర్యాపేట జిల్లాకు 43 29.77 కోట్లు ఇవ్వగా 2023 –24 ఆర్థిక సంవత్సరానికి 4755 .41 కోట్లు రుణప్రణాళిక అందజేసినందుకు సూర్యపేట జిల్లా నాబార్డ్ అధికారి ఎన్ సత్యనారాయణ ను కలెక్టర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్ మోహన్ రావు, డి ఆర్ డి ఓ కిరణ్ కుమార్, అగ్రికల్చరల్ ఏడి రామారావు, లీడ్ బ్యాంకు మేనేజర్ ఇ. బాపూజీ, కార్యాలయ ఏవో శ్రీదేవి పాల్గొన్నారు.

# పేదల కోసమే డబుల్ బెడ్ రూం ఇండ్లు

**రూపాయి ఖర్చు లేకుండా**

**సకల సౌకర్యాలు**

**మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**



**ఖమ్మం, డిసెంబర్ 12, ప్రభాతవార్త :**

పేద ప్రజల కోసం రూపాయి ఖర్చు లేకుండా సకల సౌకర్యాలతో డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టిస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సోమవారం పేర్కొన్నారు. ఖమ్మం నగరం 8వ డివిజన్‌లోని వైఎస్‌ఆర్ నగర్ కాలనీ నందు గల 234మంది డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు, రఘునాథపాలెం మండలం జింకలతండా బాధితులకు ఇండ్ల పట్టాలను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేశంలోనే పేద ప్రజల కోసం ఖమ్మం నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మిస్తున్నామన్నారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా ఆదర్శవంతమైన కాలనీగా వైఎస్‌ఆర్ నగర్‌ను తీర్చిదిద్దినట్లు ఆయన అన్నారు. ఖమ్మం నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన వారందరికి ఇళ్ళు వస్తాయని మంత్రి అన్నారు. పేదల ఆత్మగౌరవం పెంచేలా టేకులపల్లిలో 1250 ఇల్లు ఒక దగ్గర నిర్మించి ఇవ్వగలుగుతున్నామని, దీనితో పాటు ఇంటి నెంబర్, ఇంటి పన్నుతో ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఇతరుల పేరుపై మార్పిడికి ఏలాంటి ఆస్కారం లేకుండా నాన్ ట్రాన్సరబుల్ పట్టాలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ తర్వాత ఒక్క ఖమ్మం టౌన్‌లోనే పెద్దఎత్తున మొత్తం 2వేల డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వడం జరిగిందని మంత్రి స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలోనే మొత్తం 30వలే మందికి ఆసరా పెన్షన్లు ఇస్తున్నామని ఆయన అన్నారు. ఖాళీ స్థలాలు ఉన్నవారికి ఇండ్లు కట్టుకోవడానికి రూ. 3లక్షలు త్వరలో ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. నగరంలో 8వేల మంది ఆడపిల్లల పెళ్ళిళ్ళకు లక్ష చొప్పున రూ. 80కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 15కోట్లు లబ్ధిదారులకు అందజేసినట్లు, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ముందుకు సాగుతున్నట్లు ఇంకా అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ.... లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేపట్టడం జరుగుతున్నట్లు తెలిపారు. డబుల్ బెడ్ రూం సముదాయం నుండి వివి పాలెం వరకు 4వరుసల రహదారి నిర్మాణం జరిగినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే గ్రేటర్ హైదరాబాద్ తర్వాత ఖమ్మం నగరంలోనే 2వేల ఇండ్లు నిర్మించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, ఏఎంసి చైర్ పర్సన్ లక్ష్మీప్రసన్న, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ శైలజ, స్థానిక కార్పొరేటర్ ఎల్ సైదులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులుపాల్గొన్నారు.

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



# ప్రభుత్వ విప్ రేగాను కలిసిన భద్రాచలం దేవస్థానం ఈవో శివాజీ

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్12:**

ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును సోమవారం భద్రాచలం దేవస్థానం ఈవో బి.శివాజీ కలిసి సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహించే శ్రీవైకుంఠ ఏకాదశి అధ్యాయనోత్స వముల కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ నెల 23 తేదీన శ్రీవైకుంఠ ఏకాదశి



అధ్యాయనోత్స వములు ప్రారంభం అవుతాయని, జనవరి 1న తెప్పోత్సవం, 2న ఉత్తరద్వారా దర్శనం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆహ్వానం పత్రాన్ని ప్రభుత్వ విప్ రేగాకు అందజేశారు. అనంతరం శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీసీ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్‌షాప్ ప్రారంభం

**..... ప్రారంభించిన మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల**

చండూరు,12డిసెంబర్,ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని 10వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ షాప్ సోమవారం మునుగోడు శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అవకతవకలకు తావులేకుండా వినియోగదారులకు రేషన్ సరుకులు అందించాలని,సమయపాలన పాటించాలని రేషన్ షాపు డీలర్ పున్న సైదులుకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, కౌన్సిలర్లు కోడి వెంకన్న, చిలుకూరు రాధిక శ్రీనివాస్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథ, యువత అధ్యక్షుడు దోటి వెంకటేష్ యాదవ్, సంఘపు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్ధార్ కాలనీలో పందుల బెడద

చండూరుటౌన్,12 డిసెంబర్,ప్రభాతవార్త:



మండలంలోని 2వ వార్డు సర్ధార్ కాలనీలో పందులు స్వైరవిహారం చేస్తున్నాయని,దీంతో అనారోగ్యానికి గురవుతున్నామని కాలనీవాసులు ఆందోళవ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు విషజ్వరాల బారిన పడుతున్నారని వారు అన్నారు.వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, కాలనీలు మురుగునీరు నిలువ లేకుండా పారిశుధ్య చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం కాలనీవాసులు మున్సిపల్ కమీషనర్ వెంకటమణికరణకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసినవారిలో కాలనీవాసులు బాలరాజు,ప్రవీణ్, తరుణ్,అచ్చయ్య, పరమేష్, రాము, యాదయ్య, తదిరులు ఉన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

కేతేపల్లి,12 డిసెంబర్,ప్రభాతవార్త:



కేతేపల్లి మండలంలోని చీకటిగూడెం గ్రామానికి చెందిన ఉత్తినేని సోమయ్య, పనాసు రాములమ్మలకు మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సోమవారం గ్రామ పంచాయితీ కార్యాలయంలోఆ గ్రామ సర్పంచ్ కోట వెంకటేశ్వర్‌రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ పాలక వర్గ సభ్యులు నల్లపు నాగేశ్వర్‌రావు, ముత్తినేని నర్సయ్య, ఏ.వినోద, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దాచేపల్లి నాగేశ్వర్‌రావు, బొజ్జ సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్‌గా నాగేశ్వరరావు నియామకం

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 12 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్‌గా నేరేడుచర్లకు చెందిన సరికొప్పుల నాగేశ్వరరావు నియమితులయా్యరు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజక వర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి, అభివృద్ధిపథంలోకి తీసుకువెళ్లడానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నేరేడుచర్ల జనసేన పార్టీకి చెందిన జన సైనికులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దాసరి వాసు, పవన్‌కళ్యాణ్, సాయి చరణ్, కొమ్మరాజు శ్రీను, బెజ్జం కిరణ్, సతీష్‌రెడ్డి, అంజి,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం

**.... ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి**

చండూరుటౌన్,12డిసెంబర్,ప్రభాతవార్త:



మండలంలోని గుండ్రపెల్లి గ్రామానికి చెందిన భూతరాజు శివలీలకు ఉన్నత విద్య నభ్యసించడానికి సోమవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి 50వేల రూపాలయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకొండా లక్ష్మణ్ యూనివర్సిటీలో చదవ డానికి ఫీజునిమిత్తం ఈ సహాయాన్ని అందిచానని, పేదరికం విద్యకు అడ్డు కాకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యుజవజన విభాగం అధ్యక్షులు ఉజిని అనిల్‌రావు, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు భూతరాజు దశరథ, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్ధులకు ప్రత్యేక తరగతులు

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 12 ప్రభాతవార్త



ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్ధులకు తప్పనిసరిగా ఉదయం 8.30 నుండి 9.30 వరకు, సాయంత్రం 4.45 నుండి 5.45 వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని మండల విద్యాధికారి సైదానాయక్ అన్నారు. సోమవారం ఎంఈవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్ధులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి సంబంధిత సబ్జక్ట్ ఉపాధ్యాయులచే విద్యార్ధులకు వచ్చిన అనుమానాలను నివృత్తి చేస్తూ ఆ అంశాలపై స్లిప్ టెస్ట్‌లు నిర్వహించాలన్నారు. పాఠశాలలో విద్యార్ధుల హాజరు శాతం వంద శాతం ఉండేలా ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.

# వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 12 ప్రభాతవార్త



వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం నేరేడుచర్ల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు మాట్లాడుతూ వ్యవసాయంలో భాగమైన వ్యవసాయ కూలీలను ప్రభుత్వం ఆదుకోవడం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఉచిత వైద్యం, పిల్లలకు ఉచిత విద్య అందించాలని, పట్టణ ప్రాంతాలలో కూడా ఉపాధిహామీ పథకాలను విస్తరించాలని, ప్రతి గ్రామంలో గ్రామీణ దవాఖనాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి, రైతుసంఘం మండల అధ్యక్షుడు కత్తి శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి కటికోల వెంకన్న, సతీష్, వెంకటయ్య, భిక్షం, నర్సమ్మ, పద్మావతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**..... పిల్లి రామరాజు యాదవ్**

నల్లగొండ టౌన్,12డిసెంబర్,ప్రభాతవార్త:



మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన మర్రి భిక్షమయ్య అనారోగ్యంతో మరణించగా, సోమ వారం దశదినకర్మ కార్యక్రమానికి బిఆర్ఎస్‌పార్టీ నల్లగొండ టౌన్ ప్రెసిడెంట్ , ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఎల్లవేళలా అండగా ఉంటానని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భారాస గ్రామశాఖ అధ్యక్షులు మర్రి వెంకన్న యాదవ్, మారయ్య, చిన్న మల్లయ్య,ఉపేందర్, కొప్పోలు అశోక్, కృష్ణగౌడ్, కృష్ణయ్య, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్లు అంకితభావంతో పని చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 12 ప్రభాతవార్త



అంగన్‌వాడీ టీచర్లు అంకిత భావంతో పని చేయాలని అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలుగా నూతనంగా ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేశారు. అంగన్‌వాడీకేంద్రాల ద్వారా పిల్లలకు, కిశోర బాలికలకు, బాలింతలు, గర్భిణీలకు మెరుగైన సౌకర్యాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, ఐసిడిఎస్ సిడిపివో విజయలక్ష్మి, మఠంపల్లి, గరిడేపల్లి ఎంపిపిలు పెండెం సుజాత శ్రీనివాస్, పార్వతి కొండానాయక్, నాయకులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు

# విద్యావికాస స్వరూపం,చైన్యానికి ప్రేరణ గట్టన్నగౌడ్

చండూరు,12డిసెంబర్,ప్రభాతవార్త:



విద్యా వికాసానికి,చైతన్యానికి ప్రేరణ, గౌడ సామాజిక వర్గానికి అంతర్లీనంగట్టన్నగౌడ్. ఆయనంటే పడని నేటి పాలక వర్గం ఆ పేరును ఒప్పుకోవడం లేదని మూస ధోరణితో వ్యవహరించకుండా ఉప్పల్ భగాయత్ నూతన భవనాన్ని గట్టన్న గౌడ్ అకాడమీగా పిలవాలని, జనరల్ బాడీ ప్రత్యేక సమావేశం నిర్వహించి గట్టన్న గౌడ్ అకాడమీగా తీర్మాణం చేయాలని గౌడసంఘం నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**PUBLIC NOTICE**

GENERAL PUBLIC is hereby informed that my client M.Sukanya W/o. M.Satyam resident of Plot No.494, 495, Sunrise Apartment, Plot No.402, Rock Town, L.B.Nagar, Hyderabad had lost the Original Link Document No.3294/1991, dt: 04.10.1991 and Doc.No. 1406/1993, dt: 11.05.1991 and on 29.08.2022, while travelling by the HAYATHNAGAR BUS STOP missing the above mentioned documents. So, on behalf of my client I request the General Public, to hand over the said original Link documents either to me or my client if anyone finds it, and I also warn in general that if anybody misuses the said Original document, they will be prosecuted/punished under the law of land, and my client will not be held responsible for any transactions that are done by any miscreant and will not be binding on him.

**NARESH**
Advocate

# మంత్రి అండతోనే టిఆర్ఎస్ నాయకుల దాడులు

## బిజెపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు

పెన్‌పహాడ్, డిసెంబర్ 12 (ప్రభాతవార్త):

రాష్ట్ర మంత్రి గుంటకళ్ల జగదీష్ రెడ్డి అండతోనే టిఆర్ఎస్ నాయకులు ప్రతిపక్ష నాయకుల ఇండ్లపై దాడులు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పోకల రాములు గత 30 సంవత్స రాలుగా తన ఇంటి ఎదురుగా ఉన్నా ల్యాండ్ లో గడ్డివాము, ట్రాక్టర్ షెడ్ పెట్టుకోవడం జరిగిందని. సూర్యాపేట టిఆర్ఎస్ నాయకులు రాచూరి రమణ ఆమె భర్త రాచూరి ప్రతాప్ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అండతో నిన్న 50 మంది గుండాలను వెంటపెట్టుకొని వచ్చి గడ్డివామును, ట్రాక్టర్ నూ, చుట్టూ వేసిన ఫెన్సింగ్ నూ డోజర్ తో దౌర్జన్యంగా తొలగించడం జరిగిందని,



ఇదెక్కడి అన్యాయం అంటూ వెళ్లిన మండల పార్టీ అధ్యక్షుని భార్యపై దాడి చేయడం జరిగిందని, 30 ఏళ్లుగా ఉన్న మా భూమిపైకి దౌర్జన్యంగా రావడమే కాకుండా, దాడి చేశారంటూ మండల ఎస్సైకి పిటిషన్ ఇచ్చిన ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేయక పోవడం విడ్డూరంగా ఉందని, తక్షణమే నిందితులపై ఎఫ్ఐఆర్ ఇష్యూ చేసి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని.. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే పోలీస్ స్టేషన్ నూ ముట్టడిస్తామని.. ప్రతి గ్రామంలో మంత్రి ఇలాంటి దౌర్జ న్యాలను ,అక్రమాలను ప్రోత్సహిస్తున్నారని అన్నారు ఈ దాడులలో మంత్రి ప్రమేయం లేకపోతే నిందితులపై పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మంత్రి వచ్చే ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని జోస్యం చెప్పారు. ఈ కార్య క్రమంలో మండల అధ్యక్షులు పోకల రాములు , అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు, చల్లమల్ల నర సింహ, జిల్లా నాయకులు తుక్కాని మన్మథ రెడ్డి, సంధ్యాల సైదులు ,గార్లపాటి మమతారెడ్డి, వెన్న శేఖర్ రెడ్డి, బిట్టు నాగరాజు, తోణుకునూరి సంతోష్, భూతం సాగర్, కొప్పుల క్రాంతి రెడ్డి, బోర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె అభివృద్ధి పనుల పరిశీలన

పెన్‌పహాడ్, డిసెంబర్ 12 (ప్రభాతవార్త):



మండల పరిధిలోని మాచారం గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన పల్లె అభివృద్ధి పనులను డిపిఓ సాంబిరెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సెగ్రిగేషన్ షెడ్, వననర్సరీ,పల్లె ప్రకృతి వనం,వైకుంఠ దామము పరిశీలించి ప్రజలకు అవి అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. అనంతరం గ్రామ పంచాయితీ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లక సైదమ్మ బొబ్బయ్య,పంచాయితీ కార్యదర్శులు సుష్మ,విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 12 లక్షలు విరాళం ప్రకటించిన డీసీసీబీ చైర్మన్

ఆలేరు టౌన్, డిసెంబర్ 12 (ప్రభాతవార్త):



ఆలేరు పట్టణ కేంద్రంలో హరి హర పుత్ర అయ్యప్ప స్వామి గుడి నిర్మాణం కోసం ప్రభుత్వ భూమి 1026లో గల 1000/- గజాలు స్థలం కేట్టాయించడంతో పాటు డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సోమవారం రోజున శంకుస్థాపన చేసి, 12 లక్షల ఒక్క వెయ్యి నూట పదహారు రూపాయలు విరాళం ప్రకటించి, ప్రత్యేకా పూజలో పాల్గొన్నారు. అనంతరం ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య ఒక్క లక్ష రూపాయలను విరాళంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు మోరిగాడి వెంకటేష్, దాసి సంతోష్, చిన్నం రాజు, వినయ్, కన్నె స్వాములు మరియు నాయకులు పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, ఆడెపు బాలస్వామి, పత్తి వెంకటేష్, జింకల రామకృష్ణ, ముద్ది కొండ శ్రీకాంత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

నూతనకల్, డిసెంబర్ 12 (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి భారీ సంఖ్యలో టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో వారి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారిని గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, సర్పంచ్ కొంపెల్లి రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్, బిక్కి బుచ్చయ్య గౌడ్, మండల నాయకులు బాణాల సత్యనారాయణ రెడ్డి, గ్రామ శాఖ



అధ్యక్షులు పులుసు లింగ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి బత్తుల సురేష్, బత్తుల విద్యాసాగర్,విజయ్ కుమార్, వెంకన్న,పన్నాల సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్థానికులకే టిక్కెట్టు ఇవ్వాలి

## మందుల సామేల్

నూతనకల్, డిసెంబర్ 12 (ప్రభాతవార్త):

ఈ సారి వచ్చే ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గ అసెంబ్లీ టిక్కెట్టును నాకే ఇవ్వాలని రాష్ట్ర మాజీ గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేల్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమం నుండి నియోజకవర్గంలో గ్రామ గ్రామాన తిరిగి తెలంగాణ ఉద్యమంలో తన వంతు కీలక పాత్ర పోషించడంతోపాటు పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమించి కృషి చేశానని తెలిపారు. కెసిఆర్ మాటలకు కట్టుబడి నేటి వరకు పార్టీలో పనిచేశానని, నిజమైన ఉద్యమ కారుడనైన, ఈ ప్రాంత వాసినైనా నాకే ఈసారి తుంగతుర్తి నియోజకవర్గ అసెంబ్లీ స్థానాన్ని కేటాయించాలని సీఎం కేసీఆర్, కేటీఆర్, మంత్రి జగదీశ్ రెడ్డి లు సీటు కేటాయించి తనకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బా రా స నాయకులు చిత్తలూరి నారాయణ, సాంబాదివాసుదేవరెడ్డి, కారంపూడి వీరస్వామి, చామకూరి శ్రీనివాస్, పాల్వాయి నాగరాజు,కప్పల గణేష్,బద్రి,నజీర్ ఖాన్, కూసుకుంట్ల లింగారెడ్డి,ఖలీల్, పటాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలను బిల్లులను వెంటనే విడుదల చేయాలి: సిఐటియూ

పెన్‌పహాడ్, డిసెంబర్ 12 (ప్రభాతవార్త):



మధ్యాన్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ అన్నారు సోమవారం మండల పరిధిలోని లింగాల, ధూపహాడ్, పెన్ పహాడ్, అనంతారం, సింగిరెడ్డిపాలెం గ్రామాలలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకొని ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్ వేతనాలను మరియు బిల్లులు రాక నెలలు గడుస్తున్న బిల్లులు అందకపోవడంతో అప్పుల బాధతో ఇబ్బందులకు గురవుతున్నారని కావున అట్టి బిల్లులను నెలనెలా అందే విధంగా ప్రభుత్వం చర్య తీసుకోవాలని ఆయన కోరారు ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికునికి 3000 రూపాయలు వేతనం ఇస్తానని నేటికి అమలు చేయకపోవడంతో ఇబ్బందులు గురవుతున్నారని మరోపక్క కోడిగుడ్ల రేటు పెరగడంతో బిల్లులు రాక కూరగాయల రేట్లు పెరిగి ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే కోడిగుడ్డుకు 8 రూపాయలు ఇవ్వాలని వారికి గ్యాస్ సౌకర్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ నెల 14న ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని ధర్నాకు మండలంలోని అన్ని గ్రామాల మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొనాలని తెలిపారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు అమ్మని ఆదెమ్మ, ఇజ్జమ్మ, దుర్గమ్మ, సైదమ్మ ,సునీత ,చాని, సాయమ్మ ఇతరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి లక్ష్యం. ఎంపీపీ

నాగారం, డిసెంబర్ 12 (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీపీ కూరం మణి వెంకన్న అన్నారు. సోమవారం నాగారం మండల పరిధిలోని శాంతినగర్లో మురికి కాలువ నిర్మాణం పనులను ప్రారంభించి మాట్లాడుతూ ప్రజలు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. సర్పంచ్ నాగుల మేర, ఉప సర్పంచ్ శ్రీను పంచాయతీ కార్యదర్శి వీరేందర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలపై అవగహన కళాజాత

పెన్‌పహాడ్, డిసెంబర్ 12 (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై తెలంగాణ కళాజాత బృందం ఆధ్వర్యంలో మండలంలోని లింగాల,దూపహాడ్ గ్రామాల్లో పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఓటర్ నమోదు,హరితహారం, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం,నిర్వహణ,ఆరోగ్య పరిరక్షణపై ప్రజలకు పాటలతో అవగాహన కల్పించగా అవి ప్రజలను ఆకట్టుకున్నాయి. సర్పంచ్ మామిడి వెంకన్న మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు రమేష్ నాయక్,విజయ్ కుమార్,కళాజాత బృందం సభ్యులు, గ్రామ పంచాయితీ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫాస్టర్ ఫెలోషిప్ ఆద్వర్యంలో క్రిస్మస్ వేడుకలు



*భువనగిరి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :*
మండల ఫాస్టర్స్ ఫెలోషిప్స్ ఆద్వర్యంలో ఐక్య క్రిస్మస్ మహోత్సవం క్రీస్తు యేసు జననం గూర్చి వర్తమానికులు రెవ విక్టోర్ రాంపోగుచే బోదించబడింది. ఈ సందర్భంగా ప్రత్యేక పాటలు, చిన్నపిల్లలచే నాట్యం, క్రీస్తు యొక్క జననం యొక్క ప్రార్దనలు నిర్వహించారు. అలాగే కేక్ కటింగ్, క్యాండిల్ లైటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల ఫాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ వి.జాన్‌ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ఆంద్రయ్య, సెక్రెటరీ పాల్‌రాజ్, జనరల్ సెక్రెటరీ దివాకర్, ట్రెజరర్ సుదర్శన్, ఫాస్టర్ జాన్‌సన్, ముత్తయ్య, రూపాస్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పందుల పెంపకందారుల సమస్యను పరిష్కరించండి



*భువనగిరి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :*
యాదగిరిగుట్ట మండలంలో పందుల పెంపకందారుల సమస్యపై సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ విషయమై కలెక్టర్ స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం రాష్ట్ర ప్రెసిడెంట్ కోనేటి నర్సింహ, ఎరుకల సంఘం జిల్లా అద్యక్షులు కుతాడి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుతాడి యాదగిరి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కుతాడి అంజన్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు మునుపటి అంజి, కుతాడి అఖిల్, జిల్లా కార్యదర్శులు మునుపటి పరుశురాం, కుతాడి పరుశురాం, కంసాని యాదగిరి, మునుపటి నర్సింహ, ఎల్లమ్మ, అంజనేయులు, భిక్షపతి, లడ్డు, బెల్లంకొండ రమేష్, రమేష్ పెద్ద, కావడి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల మంజూరులో రాజకీయ జోక్యాన్ని నివారించాలి



*వలిగొండ, డిసెంబర్ 12 ప్రభాతవార్త :*
రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన రూ.3 లక్షల ఇండ్ల మంజూరులో నిజమైన లబ్దిదారులను గుర్తించి వారందరికీ ఇవ్వాలని స్థానిక ప్రజాప్రతినిధుల జోక్యం లేకుండా తహశీల్దార్, జిల్లా కలెక్టర్ అధికారుల ఆద్వర్యంలో లబ్దిదారులను ఎంపిక చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని వర్కట్‌పల్లి సిపిఎం ఆద్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేకుండా ఖాళీ ఇంటి స్థలం ఉన్న నిరుపేద లబ్దిదారులకు రూ.3 లక్షలు ఇస్తూ ఇండ్లను మంజూరు చేస్తామని ప్రకటించిన నేపద్యంలో వాస్తవ లబ్దిదారులకు న్యాయం జరగాలని దీంట్లో స్థానిక ప్రజా ప్రతినిధుల జోక్యం లేకుండా స్థానికంగా ఉన్న మండల స్థాయి తహశీల్దార్ మరియు జిల్లా కలెక్టర్ల ఆద్వర యంలో లబ్దిదారుల ఎంపిక జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి మెట్టు రవీందర్‌రెడ్డి, సిపిఎం శాఖ సహాయ కార్యదర్శి రొండి మల్లేష్, లబ్దిదారులు అంజయ్య, లలిత, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్యశిబిరం

*వలిగొండ, డిసెంబర్ 12 ప్రభాతవార్త :*
వలిగొండ మండలం సుంకిశాల గ్రామంలో సోమవారం దివీస్ ల్యాబరేటరీ లిమిటెడ్ మరియు పిహెచ్‌సి తంగళ్లపల్లి సమన్వయంతో ఉచిత మెగా వైద్య శిభిరాన్ని నిర్వహించారు. సర్పంచ్ నర్సింహ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ సుమన్ కళ్యాణ్, సృజన డాక్టర్ల బృందం వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. గ్రామంలో ఈ శిభిరం నిర్వహిస్తున్నందుకు దివీస్‌వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివీస్ సిఎంఆర్ ఇంచార్జ్ వెల్లూరి వెంకటరాజు, ఎస్.సాయి కృష్ణ, హెచ్‌ఈఓ సత్యనారాయణ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్కరణలతో వ్యవసాయ రంగం కుదేలు



*మోత్కూర్, డిసెంబర్ 12 ప్రభాతవార్త :*
విద్యుత్ సంస్కరణలు అమలు చేయాలని సాకుగా చూపి వ్యవసాయ రంగాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామశాఖ సమావేశం చింతకింది సోమరాజు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. బిజెపి ప్రభుత్వం తీసుకువస్తున్న విద్యుత్ సంస్కరణలు రాష్ట్రంలో అమలైతే వ్యవసాయ మోటార్లపై బిల్లులు చెల్లించాల్సి వస్తుందని ఇప్పటివరకు రాష్ట్రంలో అమలు చేయనప్పటికీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం మీద వత్తిడి తీసుకువచ్చి అమలు చేసే అవకాశం ఉందని విమర్శించారు. ప్రకృతి వైపరిత్యాలవల్ల ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ కూలీలు, పెరిగిన డీజిల్ ధరలతో సాగుఖర్చు గననీయంగా పెరిగిందని, వీటికి తోడు విద్యుత్ సంస్కరణలు అమలు చేస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పాలుడుగు గ్రామశాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, మండల కమిటి సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి ముత్తమ్మ, వెండి యాదగిరి, వడ్డెపల్లి లక్ష్మణ్, కొంపల్లి గంగయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి



*మోత్కూర్, డిసెంబర్ 12 ప్రభాతవార్త :*
మోత్కూర్ మున్సిపాలిటి కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆర్టిసి బస్ డిపో ఏర్పాటు చేయాలని బిసి రిజర్వేషన్ సాధన సమితి ఆద్వర్యంలో సాయిరాం డిగ్రీ కళాశాల నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శణ నిర్వహించి కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. బిసి రిజర్వేషన్ సాదన సమితి ఆద్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం బిఆర్ఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మోత్కూర్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక ఇంటర్ వరకే చదువుకుని మద్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మోత్కూర్ ప్రధాన కేంద్రంలో బస్‌డిపో ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నిమ్మల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, కె.మహేందర్, గిరి, మదు, విజయ్, కుమార్, నరేష్, సాయి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత అభివృద్దే లక్ష్యం



*బీబీనగర్, డిసెంబర్ 12 ప్రభాతవార్త :*
గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి ఎరుకల సుధాకర్ గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని మక్తానంతారం గ్రామంలో ఎస్‌బిఎఫ్ నిధులు రూ.8 లక్షల 50 వేలు, మండల పరిషత్ 15వ ఆర్దిక ఫైనాన్స్ నిధులు రూ.లక్ష 50 వేలతో మండలంలోని మక్తానంతారం గ్రామంలో అండర్ గ్రౌండ్ వాటర్ సంపు ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతుల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలోని శివాలయంలో ఎంపిపి తమ స్వంత నిధులు రూ.లక్ష 50 వేలతో శివాలయ మండపం ఏర్పాటు కోసం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గోలి ప్రనితా పింగల్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీవాణి, పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ పసునాది లావణ్య శ్రీనివాస్, ఉపసర ్పంచ్ బస్వయ్య, ఆలయ కమిటి చైర్మన్ దర్నబోయిన శ్రీనివాస్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పురస్కారగ్రహీతకు అభినందనలు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త*
ప్రముఖ రచయిత "అంపశయ్య నవీన్ " సన్మదిత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ప్రకటించే ఉత్తమ నవలా అవార్డుకు నార్కట్‌పల్లికి చెందిన "జనభారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ " సభ్యుడు నర్రా ప్రవీణ్ రెడ్డి వ్రాసిన "పొత్తి " నవలను ఎంపిక చేయడం పట్ల ఆ సంస్థ అధ్యక్షుడు చొల్లేటి బ్రహ్మాచారి, ప్రధాన కార్యదర్శి రాధారపు భిక్షపతిలు అభినందనలు తెలిపారు.అంత గొప్ప సాహిత్య పురస్కారానికి ఎంపిక కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ భాష,యాస, పలుకుబడులు, వర్ణనలతో వ్రాసిన ఆ నవలకు అనేక అవార్డుల, పురస్కారాలు అభించినవని ఇది నర్రా ప్రవీణ్ రెడ్డికి మరో పురస్కారం లభించడం అభినందనీయమని అన్నారు.జనభారతి సాహిత్య సాంస్కృతిక సంస్థకు చెందిన కవులు పెరుమాళ్ళ ఆనంద్, దాసోజు జ్ఞానేశ్వర్, చొక్కోళ్ళ పుష్పగిరి, నడింపల్లి వెంకన్న, అలుగుబెల్లి రాంచంద్రారెడ్డి, ఏలూరి వెంకటేశ్వర్లు, బండారు శంకర్, పాశం శ్రీనివాస్ రెడ్డి, అందోజు నర్సింహ్మాచారి, భాషపాక రవికుమార్, దేశగాని కృష్ణయ్య, పనస ఉపేందర్,కనకటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సేవా భావం గల వ్యక్తి అద్దంకి కృష్ణమాచారి



*నార్కట్‌పల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త*
ఉదార స్వభావం కలిగినటువంటి బ్రహ్మశ్రీ అద్దంకి కృష్ణమాచారి సంధ్యారాణిలు ఉన్నత పదవులలో ఉండి ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి పదవి విరమణ పొంది తన స్వగ్రామమైనటువంటి నార్కట్‌పల్లిలో సేవా భావంతో అనేక దేవాలయాలకు తనకు తోచిన విధంగా ఆర్థిక సహకారాన్ని అందిస్తూ ఆలయాల అభివృద్ధికి తన వంతుగా సమకూరుస్తూ సేవా భావాన్ని చాటుతున్నారు.పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో రాతి జీవద్వదస్తంభాన్ని, పురాతన శివాలయంలో ముందు భాగాన మండల నిర్మాణం, ఆంజనేయ స్వామి దేవాలయంలో గ్రానైట్ బండలు వేయించడం, రామమందిరానికి గాను 50,116, విశ్వబ్రాహ్మణ బీదవారి వివాహాలలో పుస్తె మెట్టలు సమర్పించడం, అదే విధంగా హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 56,116లు పడిపూజ మహోత్సవంలో అందజేశారు.గ్రామ దేవత ఆలయాల పునరుద్దరణకు అన్ని ఆలయాలకు రాతి విగ్రహాలను దాతగా బహుకరణ చేస్తున్నారు.ఇంతటి మంచి సంకల్పంతో ఆలయాల అభివృద్ధికి పాటుపడుతున్న వారి మంచి మనసుకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.దాతకు ఆయా దేవాలయాలలో సన్మానాలు నిర్వహించారు.

## బిఎంఎస్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



*భువనగిరి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :*
ఈ నెల 15న తిరుమల హేచరీస్ వెరిఫికేషన్‌లో కార్మికులను సంఘటితపర్చి అవకాశాలు ఉన్న చోట వేతన ఒప్పందం కింద చేసి ఒప్పందాన్ని చట్టబద్దతలేకుండా హెచ్ఎంఎస్ యూనియన్ చేస్తుందని, వేతన ఒప్పందం చేయగలమని బిఎంఎస్ హామి ఇస్తుందని బిఎంఎస్‌యు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బిజెపి నాయకులు గూడూరు నారాయణరెడ్డి, బిఎంఎస్ జాతీయ నాయకులు ఏ.చెన్నకేషవరావు పేర్కొన్నారు. సోమవారం తిరుమల హెచరీస్‌లో జరిగిన గేట్ మీటింగ్‌లో మాట్లాడుతూ 365 రోజుల సర్వీస్ పూర్తిచేసిన క్యాజువల్ లేబర్స్‌ను పర్మినెంట్ చేయిస్తామని 20 శాతం బోనస్ ఇచ్చే విధంగా హామి ఇస్తూ పోగొట్టుకున్న ఎల్‌టిఏను తిరిగి సాధించుకుంటామన్నారు. ఈ సమావేశంలో బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.రాజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జోగిరెడ్డి, బిఎంఎస్ రాష్ట్ర నాయకులు ఏ.రాజు, లూసి అలెగ్జాండర్‌లు పాల్గొన్నారు.

## ఏబివిపి నల్లగొండ విబాగ్ కన్వీనర్‌గా మణికంఠ

*భువనగిరి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :*
అఖిలభారత విద్యార్థి పరిషత్ ఉమ్మడి నల్లగొండ జిల్లా విబాగ్ కన్వీనర్‌గా సుర్వి మణికంఠ గౌడ్‌ను ఎన్నుకున్నారు. తనపై నమ్మకముంచి విబాగ్ కన్వీనర్‌గా ఎన్నుకున్నందుకు రాష్ట్ర శాఖకు మణికంఠ ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు నిర ంతరం కృషి చేస్తానన్నారు.

# పెంచిన కూలీరేట్ల జీఓను వెంటనే విడుదల చేయాలి

*భువనగిరి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :*
ఒప్పందం ప్రకారం హమాలీలకు పెరిగిన కూలీ రేట్ల జిఓను వెంటనే విడుదల చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పెంచిన కూలీ రేట్ల జిఓను విడుదల చేయాలని ఏఐటియుసి ఆద్వర్యంలో సివిల్ సప్లై హహాలి కార్మికులు ఎగుమతి, దిగుమతి పనులను నిలుపుదల చేసి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా అధ్యక్షులు గోద శ్రీరాములు మద్దతు తెలిపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సివిల్



సప్లై కార్పోరేషన్‌లో పనిచేస్తున్న హమాలి కార్మికులకు గత 11 నెలల నుంచి గత ఒప్పందం ప్రకారం హమాలి రేట్ల పెంచి అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని, గత ఒప్పందం ప్రకారం జిఓను విడుదల చేసి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 14వ తేది నుండి నిర్వహించనున్న నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఇమ్రాన్, సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా అద్యక్ష,ప్రధాన కార్యదర్శులు పల్లె శ్రీనివాస్, గౌరిగె నర్సింహా, నాయకులు పురుగుల మారయ్య, చొప్పరి సత్తయ్య, ఆరుట్ల నరేష్, మామిండ్ల సత్యనారాయణ, జంగా నర్సయ్య, గణేష్, రాజు, జహంగీర్, అబ్బాస్, శ్రీను, రాములు, రవి తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి ప్రధాన కార్యదర్శి ప్రమోద్‌కుమార్‌కు సన్మానం

*భువనగిరి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియామకమైన కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్‌ను తెలంగాణ ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు పూస శ్రీనివాస్ ఆద్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో విద్యార్థి దశ నుండే అనేక సేవలు చేసి కౌన్సిలర్‌గా, ఫ్లోర్ లీడర్‌గా, మార్కెట్ కమిటి చైర్మన్‌గా పార్టీకి అన్ని విదాల సేవలందించిన తనను గుర్తించి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఇన్చార్జ్



మణికంఠాగూర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ పటిష్టతకు, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపైన ప్రజలు, కార్యకర్తల సహకారంతో ఉద్యమాలు చేస్తానని తెలిపారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ప్రతీ ఒక్క ఉద్యమకారునికి ఉద్యోగ అవకాశాన్ని కల్పిస్తూ, వారి కుటుంబాలను ఆదుకుంటామని ప్రభుత్వ పథకాలలో వారికి ముందు వరుసలో గుర్తిస్తామని ఆ విధంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టికి తెలంగాణ ఉద్యమకారుల గాధలను తీసుకువెల్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అద్యక్షులు పూల శ్రీనివాస్, మాజి మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అద్యక్షులు బెజ్జంకి నాగరాజు, నరేష్, శివ, కౌన్సిలర్లు ఈరపాక నర్సింహా, పడిగెల ప్రదీప్, శరత్ యాదవ్ పాల్గొన్నారు.

# తిమ్మాపురం గ్రామ ప్రజలకు, రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

*భువనగిరి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :*
ముంపుకు గురవుతున్న తిమ్మాపురం గ్రామ ప్రజలకు, రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బస్వాపురం రిజర్వాయర్ కట్టమీద గత 15 రోజులుగా దీక్షలు చేస్తున్న తిర్మాపురం గ్రామ నిర్వసితుల పోరాటానికి సిపిఎం భువనగిరి మండల కమిటి ఆద్వర్యంలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుతో గ్రామాన్ని, ఇండ్లను, సాగుభూములతో పాటు సర్వం కోల్పోతున్న తిమ్మాపురం గ్రామ ప్రజల రైతాంగం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు చాలా దారుణంగా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో సాగు, తాగునీరు అవసరాల కోసం నిర్మిస్తున్న బస్వాపురం రిజర్వాయర్‌లో తమ గ్రామం మొత్తం ముంపుకు గురవుతున్న దానికి సిద్దపడ్డ ప్రజలకు, రైతులకు ఇవ్వాల్సిన నష్టపరిహారం ఏడు సంవత్సరాలు



గడుస్తున్నా ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. 1760 ఎకరాల భూమి, 800 పైగా ఇండ్లు మొత్తం గ్రామమే మునిగిపోతుంటే ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు తిమ్మాపురం నిర్వాసితులతో చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కారం చేయాలని లేకపోతే సిపిఎం ఆద్వర్యంలో పోరాటాలను ఉదృతం చేసి నిర్మాణ పనులను అడ్డుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహా, సింగిల్‌విండో మాజి చైర్మన్, డైరెక్టర్ ఎడ్ల సత్తిరెడ్డి, గ్రామ సర్పంచ్ పిన్నం లతా రాజు, ఎంపిటిసి ఉడత శారద ఆంజనేయులు, గ్రామ ఉపసర ్పంచ్ ఎడ్ల సుదర్శన్‌రెడ్డి, మాజి ఎంపిటిసి జిన్న మల్లేశ్, ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులు జిన్నా కృష్ణ, గ్రామ పెద్దలు ఉడత మహేందర్, పిన్నం అనురాధతో పాటు 300 మందికిపైగా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైల్వేగేట్ సమస్య పరిష్కరించాలని ఏఓకు వినతి

*భువనగిరి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :*
అర్బన్ కాలనీ రైల్వే గేట్ సమస్యల పరిష్కరించాలని ఏఓ కు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అతహార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అతహార్ విలేకరులతో మాట్లాడుతూ భువనగిరిలో పట్టణంలోని అర్బన్ కాలనీ ప్రజలు ఎన్నో సంవత్సరాల నుండి ఇబ్బంది పడుతున్న రైల్వే గేట్ సమస్యను పరిష్కరించాలని అన్నారు. అర్బన్ కాలనీలో దాదాపు మొత్తం మూడు మున్సిపల్ వార్డులు ఉన్నాయని, మొత్తం పదివేలకు పైగా జనాబా నివసిస్తున్నారని వారు పట్టణంలోకి రావాలంటే రైల్వే గేట్ దాటి రావాలని అన్నారు. రైల్వే గేట్ దాటడానికి గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అంబులెన్సులు, గర్భిణీ స్త్రీలు, స్కూల్ విద్యార్థులు, ఉద్యోగులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని



## కుష్టివ్యాధి అనుమానితుల కేసు నమోదు

*భువనగిరి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :*
కుష్టివ్యాది అనుమానితుల కేసు నమోదు ను హన్మాపురం గ్రామం స్టేట్ పరిశీలకురాలు డాక్టర్ సుదా పరిశీలించారు. సిరివేణికుంట గ్రామంలో లెప్రసీ అనుమానిత కేసుల కార్యక్రమాన్ని డాక్టర్ రవీంద్ర పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి జ్యోతి, నవీన్‌కుమార్, సురేష్, ఆశ కార్యకర్తలు 50 మంది టీం ద్వారా ఈ నెల 22 వరకు కొనసాగుతుందని తెలిపారు.

## ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో అధికారుల పర్యవేక్షణ ఉండాలి

*భువనగిరి టౌన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త :*



ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ నిరంతరం ఉండాలని సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ వినతిపత్రం అందజేశారు. జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ బాలుర కాలేజి హాస్టల్‌ను సందర్శించి హాస్టల్ వార్డెన్ పర్యవేక్షణ సరిగా లేకపోతే విద్యార్థులకు సరైన రక్షణ లేకుండా పోతుందని, విద్యార్థులకు అసాంఘీక కార్యకలాపాల పట్ల కౌన్సిలింగ్ నిర్వహించాలని కోరారు. సాంఘీక సంక్షేమ హాస్టల్‌లు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని వాటికి వెంటనే నూతన భవనాలను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కొల్లూరి హరీష్ మాదిగ ఉన్నారు.

## ఖాజుమహల్ల ధర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు



*భువనగిరి టౌన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త :*
భువనగిరి పట్టణంలోని 18వ వార్డు ఖాజుమహల్లా, సయ్యద్ హజ్రత్ జమాలీల్ బాబురహమత్, రహమత్‌హుల్లా అల్లాదర్గాలో మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్యలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి టిఆర్ఎస్ ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అద్యక్షులు కిరణ్, కౌన్సిలర్ పంగరెక్క స్వామి, కోఆప్షన్ సభ్యులు ఇట్టబోయిన సబిత గోపాల్, జలీల్, సయత్, మాజిద్, మహేష్, నవీన్, అస్లాం, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## లెప్రసీ సర్వేల కోసం ఆశాలకు పారితోషికం ఇవ్వాలి

*భువనగిరి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :*



లెప్రసీ సర్వేలకు పారితోషికం ఇవ్వాలని, స్కూటమి డబ్బాలను ఆశాలతో మోపించవద్దని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 16న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం ఆశాలకు పిలుపునిచ్చారు. ఆశాల సమస్యలు పరిష్కరించాలని డిఎంహెచ్‌ఓకు ఆశా యూనియన్ నాయకురాళ్లతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఇంటి ఇంటికి తిరిగి లెప్రసీ సర్వేలను చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని, కానీ సర్వేలు చేస్తున్న ఆశాలకు అదనపు పారితోషికం ఇవ్వడంలేదని విమర్శించారు. స్కూటమి తెమడ డబ్బాలు ఆశాలతో మోపించే విధానం రద్దు చేయాలని, ఆశాలకు ఫిక్స్డ్ వేతనం నిర్ణయించి ఇవ్వాలని, ఆశాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపులో భాగంగా డిసెంబర్ 16న యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో ఆశాలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి తమ శక్తిని చాటాల్సిందిగా ప్రతీ ఆశా కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి కసగోని లలిత, బొల్లెపల్లి జ్యోతి, జిల్లా ఉపాధ్యక్షురాలు పుష్ప, నాయకురాలు ప్రమీల, జయమ్మ, పావని, లత తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా ఎనగండ్ల

*భువనగిరి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :*



బొమ్మలరామారం మండలం చౌదరిపల్లి గ్రామానికి చెందిన ఎనగండ్ల సుధాకర్ దశాబ్దకాలంగా ఎన్ఎస్‌యుఐ యువజన కాంగ్రెస్‌లో వివిద పధవుల్లో ఉన్న సుధాకర్ కృషిని గుర్తించి యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అద్యక్షులు కొత్తకాపు శివసేనారెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. యువజన కాంగ్రెస్‌లో కష్టపడేవారికి గుర్తింపు పధవులు ఉంటాయని తన బాధ్యతను పెంచినందుకు కాంగ్రెస్ పార్టీ కోసం యువజన కాంగ్రెస్ బలోపేతానికి సైనికునిలా పనిచేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బివి శ్రీనివాస్, జాతీయ యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ కృష్ణ ఆల్వార్, రాష్ట్ర ఇం చార్జ్ సురబి ఖలీల్, రమేష్‌బాబు, ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్

అర్వపల్లి, డిసెంబర్ 12 (ప్రభాతవార్త):



ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎంసిపిఐయు కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండుసార్లుగా ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటికైనా ఎన్నికల నాటికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్య క్రమంలో తుంగతుర్తి డివిజన్ ఇంచార్జ్ ఈదురు వీర పాపయ్య, మండల కార్యదర్శి వేముల పెద్ద నరసయ్య, ఎంసిపిఐయు యువజన సంఘం నాయకులు అరిగ నరేందర్, కొండబోయిన బిక్షం,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ చేరికలు

మద్దిరాల, డిసెంబర్ 12 (ప్రభాతవార్త):



హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో మద్దిరాల మండలంలోని జికొత్తపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ వార్డు సభ్యులు సింగిరెడ్డి వెంకటరెడ్డి గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సింగిరెడ్డి గోవర్ధన్ రెడ్డి మాజీ సర్పంచ్ కుమా రుదు చిలకాని ఉపేందర్ తదితర నేతలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై తుంగ తుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. నూతనంగా టిఆర్ఎస్ పార్టీలోకి చేరిన వారిని గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి కోఆర్డినేటర్ ఎస్ఎ రజాక్, జిల్లా నాయకులు కన్నా వీరన్న గౌడ్, జీలకర్ర చంద్రమౌళి, గ్రామ శాఖ అధ్యక్షులు గంగవల్లి వెంకట నరసింహారావు ,మురారి కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ రాష్ట వర్కింగ్ కమిటీ మెంబర్‌గా హర్షవర్ధన్ రెడ్డి

మోతె, డిసెంబర్ 12 (ప్రభాతవార్త):



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 42వ రాష్ట్ర మహాసభ జగిత్యాలలో జరగగా, మహాసభలో నూతన రాష్ట్ర కమిటీని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అధ్యక్షుడు డా. జనార్దెడ్డి ప్రకటించారు. నూతన రాష్ట్ర కమిటీలో మోతె గ్రామానికి చెందిన కుంట హర్ష వర్ధన్ రెడ్డిని రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్‌గా ఎన్ను కున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. హర్ష వర్ధన్ 2017 నుంచి కార్యకర్తగా, నిజాం కళాశాల వైస్ ప్రెసిడెంట్గా, బేగంపేట సిటీ సెక్రటరీగా, వరంగల్ మహా నగర ఆర్గనైజింగ్ సెక్రటరీగా, హనుమకొండ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గా, బాధ్యతలు నిర్వహించారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించడానికి ముఖ్య పాత్ర పోషిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని, విద్యారంగ సమస్యలపై జరిగే పోరాటంలో చురుకుగా పాల్గొంటానని, విద్యారంగ సమస్యలపై పోరాటం చేస్తానని హర్షవర్ధన్ తెలిపారు.

## జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి పాదయాత్రను జయప్రదం చేయండి

### -జిల్లా అధ్యక్షుడు పొల్లా నర్సింహారావుయాదవ్

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 12 (ప్రభాతవార్త)

జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈనెల 18న సూర్యాపేట నుండి కోదాడ వరకు జాతీయఅధ్యక్షులు మేకల రాములు ఆధ్వర్యంలో నిర్వహించే పాదయాత్రను జయప్రదం చేయాలని జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు పొల్లా నర్సింహారావు యాదవ్ కోరారు. ఆయన సోమవారం నేరేడుచర్లలో యాదవ హక్కుల పోరాట సమితి నియామక పత్రాలను అందజేసిన సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో 20 శాతం ఉన్న గొల్ల కురుములు యాదవులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి ప్రతి బడ్జెట్‌లో రూ.5వేల కోట్లు కేటాయించాలని, రిజర్వేషన్ పునరుద్దరణ తదితర డిమాండ్లతో 33 జిల్లాల పాదయాత్రలో భాగంగా సూర్యాపేట జిల్లాలో ఈ పాదయాత్ర చేపట్టినట్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



**నియామక పత్రాలు అందజేత ...**

జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా పార్లనబోయిన విజయ్ కుమార్, నేరేడుచర్ల మండల అధ్య క్షుడిగా కొర్రపిడత సైదులు, పాలకీడు మండల అధ్యక్షుడిగా కొండమీది బాలరాజు, హుజూర్‌నగర్ నియోజక వర్గ యువజన విభాగం అధ్యక్షునిగా పెరుగు నాగరాజులు నియామితులు కాగా జిల్లా అధ్యక్షుడు పొలా నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్య క్రమంలో రా ష్ట్ర ఉపాధ్యక్షులు మర్ల శ్రీనివాస్ యాదవ్, రాష్ట్రప్రధాన కార్యదర్శి పచ్చిపాల ఉపేందర్, యువజన విభాగం అధ్యక్షుడు యల్లావుల రాములు తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులకు పెరిగిన రేట్ల జీవో విడుదల చేయాలి

నల్లగొండ టౌన్, డిసెంబర్ 12 (ప్రభాతవార్త)

సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులకు పెరిగిన రేట్ల జీవో విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎఐటియుసి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ సివిల్ సప్లయ్ హమాలీ కార్పోరేషన్ కార్మికుల వేతన ఒప్పందం డిసెంబర్ 2021తో ముగిసి జనవరి 1, 2022 నుండి నూతన ఒప్పందం అమలులోకి రావాల్సి ఉన్నా నేటికీ ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు. యూనియన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లయ్ హమాలీ కార్పోరేషన్‌పై ఒత్తిడి చేసిన సందర్భంలో గత ఆగస్టు నెలలో రాష్ట్ర కమీషనర్ కార్యాలయంలో యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో చర్చలు జరిగి ఒప్పందం కుదిరిందన్నారు. కుదిరినటువంటి ఒప్పందం జీవో రూపంలో ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేయడానికి నిరసనగా నెల 14వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేయడానికి నిర్ణయించిన సందర్భంగా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి వెంటనే జీవోను విడుదల చేయాలని లేని యెడల 14 నుండి నిరవధిక సమ్మెకు వెళ్తామని తెలిపారు. నిత్యావసర సరుకుల ధరలు రోజు రోజుకు పెరుగుతుంటే హమాలీల రేట్లు పెంచకుండా తాత్సారం చేయడం సరికాదని, హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ జిల్లా కార్యదర్శి దొనకొండ వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు ఏసబోయిన యాదయ్య, ఉపాధ్యక్షులు బాణాల అంజలరావు, మహేష్, శ్రీను, వెంకటయ్య, రవి, విశ్వనాధుల లెనిన్, పూల శ్రీను, అంజి, పందిరి బుచ్చయ్య, లింగస్వామి, వంగూరి అశోక్, బొడ్డు వెంకన్న, ఎల్లయ్య, జానయ్య, గిరి వెంకటేశ్వర్లు, నాగరాజు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాయ మాటలతో ప్రజలను మోసగిస్తున్న కెసిఆర్

కనగల్, డిసెంబర్ 12 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి నాటి నుండి నేటి వరకు అనేక రూటూ మాటలతో ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాడని బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. మండల కేంద్రంలో ప్రజా గోస - బిజెపి భరోసా యాత్ర ప్రారంభించిన సందర్భంగా ఆయన బిజెపి జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ కెసిఆర్ పదే పదే రైతు బంధు ఇస్తున్నాని చెప్పి మిగతావన్నీ బంద్ చేశాడన్నారు. కేంద్రంలో ఉన్న మోదీ రైతులకు యూరియా, డిఏపి నుండి మొదలుకుని వ్యవసాయ రంగానికి అన్ని విధాలుగా సబ్సిడీ ఇచ్చి రైతులను ఆదుకుంటున్నాడన్నారు. ఇంటికొక ఉద్యోగం ఇస్తానన్న కెసిఆర్ కనీసం ఊరికొక ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. నాసిరకం బతుకమ్మ చీరెలను పంపిణీ చేసి గొప్పలు చెప్పుకుంటున్నారని, అవే చీరెలను కెసిఆర్ కుటుంబంలోని మహిళలు కట్టుకు ంటారని ప్రశ్నించారు. ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయం ముందు ఉన్న రోడ్డును చూస్తే రాష్ట్రంలోని రోడ్ల పరిస్థితి అర్థమవుతుందన్నారు. గ్రామాల్లో చేపట్టిన అన్ని పథకాలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందేనన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పులకరం బిక్షం, బిజెపి రాష్ట్ర నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు దాసోజు యాదగిరిచారి, చిమట వెంకన్న, గోనె ప్రవీణ్, నీలకంఠం వెంకన్న, తిరందాసు కనకయ్య, పాలకూరి రవిగౌడ్, విద్యాసాగర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, ఆవుల మధు, బిక్షమాచారి, రాఖీ వెంకట్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నా న్నారు.

## సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శిగా ఏర్పుల యాదయ్య

మర్రిగూడ, డిసెంబర్ 12 (ప్రభాతవార్త)

చిట్యాల పట్టణంలో ఈ నెల 11, 12 తేదీలలో నిర్వహించిన సిఐటియు జిల్లా మహాసభలలో సిఐటియు జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శిగా మండలానికి చెందిన ఏర్పుల యాదయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఏర్పుల యాదయ్య ప్రస్తుతం సిపిఎం మర్రిగూడ మండల కార్యదర్శిగా కూడా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఆయన ఎన్నిక పట్ల పలువురు సిపిఎం, సిఐటియు జిల్లా, మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రమాదకరంగా మారిన అంతంపేట - శివన్నగూడ బ్రిడ్జి

మర్రిగూడ, డిసెంబర్ 12 (ప్రభాతవార్త)

గత కొన్నేళ్లుగా మరమ్మత్తులకు నోచుకోని శివన్నగూడ - అంతంపేట బ్రిడ్జి ప్రమాదకరంగా మారింది. కొద్దిపాటి వర్షాలకు వాహనాలను నడపాలంటే వాహన చోదకులు తల్లడిల్లుతున్నారు. మరమ్మత్తుకు గురైన రహదారి, బ్రిడ్జి పూర్తి గా దెబ్బతిని ద్విచక్రవాహనాలు, పాదచారులు. భారీ వాహనాలు కూడా ప్రయాణించలేని స్థితిలో రెండు గ్రామాల మధ్య పూర్తిగా నాశనమైన బ్రిడ్జిని దాటలేకపోతున్నారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భ ంగా ఈ బ్రిడ్జిని కూడా పూర్తి మరమ్మత్తులు చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వ హామీలను నెరవేర్చడంలో పంచాయితీరాజ్, ఆర్‌అండ్‌బి అధికారులు జాప్యం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సంబంధిత అధికారులకు నివేదికలు పంపించాలని ఆదేశించినప్పటికీ నిర్లక్ష్య ధోరణిలో అధికారులు వ్యవహరిస్తున్నారనేది ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రమాదకరంగా మారిన ఈ బ్రిడ్జిని తక్షణమే మరమ్మత్తులు చేపట్టి ఆదుకోవాలని వాహనచోదకులు, ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేయడంలో అధికారుల జాప్యం

మర్రిగూడ, డిసెంబర్ 12 (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేయడంలో సంబంధిత అధికారులు జాప్యం వహిస్తున్నారని, తక్షణం మండలంలోని ఆయా గ్రామాలలో మంజూరు అయిన లబ్దిదారులకు చెక్కులను తక్షణం అందజేయాలని బిజెపి జిల్లా నాయకులు నల్లా పరమేష్ అన్నారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే 60 చెక్కులు కాల పరిమితి ముగిసిందని, అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు కానీ అధికారులతో చర్చించి తక్షణం చెక్కులను అందజేసేందుకు కృషి చేయాలని కోరారు. ఆయన వెంట లబ్దిదారుడు గంగయ్యతో సహ పలువురు ఉన్నారు.

## 34వ వార్డులో కోతుల పట్టివేత

నల్లగొండ టౌన్, డిసెంబర్ 12 (ప్రభాతవార్త)

నల్లగొండ పురపాలక సంఘం పరిధిలోని 34వ వార్డులో గల ఆగ్రో ఇండస్ట్రీస్, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వెనుక భాగంలో సోమవారం మంకీ క్యాచర్స్ 72 కోతులను మున్సిపాలిటీ పాలకవర్గం ఆదేశాల మేరకు పట్టుకుని వాటిని జాగ్రత్తగా శ్రీశైలం అడవుల్లో వదిలేసినట్లు మున్సిపల్ కమీషనర్ కె.వి రమణాచారి తెలిపారు.

# సొంత ఖర్చులతో రహదారి మరమ్మతులు

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 12 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని 14వ వార్డులో కౌన్సిలర్ వేమూరి నాగవేణి నారాయణ, మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డిలు రూ.50 వేల సొంత ఖర్చులతో రహదారి మరమ్మతుల పనులు చేపట్టారు. ఈ రహదారి ఎత్తుపల్లాలుగా ఉండి సమతుల్యంగా లేకపోవడంతో పాదచారులు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతుండటం గమనించి ఈ మరమ మ్రతులు చేపట్టినట్లు పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్ఎస్‌లో చేరికలు

చింతపల్లి డిసెంబర్ 12 ప్రభాతవార్త



చింతపల్లి మండల పరిధిలోని కిష్టరాయినిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బాలగోని మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోగుల జగన్, వీరమళ్ల నరేందర్‌లు సోమవారం దేవరకొండ ఎమ్మెల్యే కా ్యంప్ కార్యాలయంలో కిష్టరాయినిపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఆ ముగ్గురు నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులకు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ బిఆర్ఎస్ పార్టీ జెండాను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార ్యకర్తల నుద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై రాష్ర్టంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి కా ర్యకర్తలు టిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు కృతనిశ్చయంతో పని చేయనున్నారని పేర్కొనా ్నరు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తూ త ్వరలో దేశ రాజకీయాలలో కూడా బిఆర్ఎస్ పార్టీ అన్ని రాష్ట్రాలలో దూసుకు వెళ్లనుందన్నారు. పార్టీలోకి వచ్చిన కార్యకర్తలకు పార్టీ ఎపుడు అండగా ఉంటుందని, కార్యకర్తలను కనురెప్పగా చూసుకుంటుందనా ్నరు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండలపార్టీ అధ ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీను, నర్సింహ, గ్రామ పార్టీ కార ్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొనా ్నరు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మట్టంపల్లి డిసెంబర్ 12 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ని ర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణ చార్యులు, లక్ష్మినర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గౌడ్‌లు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలి

**- రానున్న ఎన్నికలలో జనాభా దామాషా ప్రకారం గౌడ్‌లకు సీట్లు కేటాయించాలి**

**- భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.యాదగిరిగౌడ్**

మఠంపల్లి డిసెంబర్ 12 ప్రభాతవార్త



రాష్ట్ర జనాభాలో 10 శాతం ఓట్లు ఉన్న గౌడ్‌లు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని అప్పుడే మనకు తగిన న్యాయం జరుగుతుందని భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, తెలంగాణ గౌడ్ సంఘం రాష్ట్ర అధ్య క్షుడు బి.యాదగిరిగౌడ్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిరా ్మ ణం చేస్తున్న కంఠమహేశ్వరస్వామి దేవాలయ శంకుస్థాపన (భూమిపూజ) కార్యక్రమానికి రా ష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి గౌడ బాంధవులు విచ్చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజ కవర్గంలో 30 వేల నుండి 40 వేల వరకు ఓట్లు ఉన్న గౌడ సామాజిక వర్గానికి రాజకీయంగా తగిన ప్రాధాన్యత లభించడం లేదని, రానున్న ఎన్నికలలో జనాభా దామాషా ప్రకారం గౌడ సామాజిక వర్గానికి ఎమ్మెలే ్య సీట్లను కేటాయించాలని అన్నారు. ఐక ్యంగా ఏదైనా సాధించవచ ్చని, ఐక ్యంగా ఉండి మన హక్కుల సాధన కోసం ప్రతి ఒక ్కరు కృషి చేయాలని, అప్పుడే సామాజిక వర్గానికి తగిన న్యాయం జరుగుతుందని వారన్నారు. అనంతరం తెలంగాణ ఫిలిమ్ ఛాంబర్ చైర్మన్ ప్రతాని రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ కంఠ మహేశ్వరస్వామి దేవాలయం శంకు స్థాపన కార్యక్రమాన్ని ఇంత గొప్పగా ఏర్పాటు చేసిన కమిటి సభ్యులకు అభినందనలు తెలుపుతూ గౌడ కులస్థుల ందరు ఐకమత్యంగా ఉండాలని, ప్రతి ఒక్కరు ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగినప్పుడే మన తోటివారికి మనం సహకరించవచ్చని, గౌడ కులస్థుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన అనా ్నరు. ముందు గా కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను మండల కే ంద్రంలోని పెట్రోల్ బంక్ వద్ద నుండి కోలాటాలు, భారీ రా ్యలీతో ఆలయం నిర్మిస్తున్న ప్రదేశం వద్దకు వెళ్లి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొనా ్నరు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను ఆలయ నిర్మాణ కమిటీ వారు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బోయినపల్లి కృష్ణమూర్తిగౌడ్, బిజెపి ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి బూర మల్సూర్‌గౌడ్, తిప్పర్తి ఎక్ ్స జడ్‌పిటిసి తండు సైదులుగౌడ్, చింతగాని జడ్‌పిటిసి కిశోర్‌గౌడ్, గరిడేపల్లి ఎంపిపి పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్, పానుగంటి వెంకన్నగౌడ్, హుజూర్‌నగర్ ఎక్ ్స ఎంపిపి నర్సింగ్ వెంకటేశ్వర్లుగౌడ్, గురవయ ్యగౌడ్, ఆ లయ నిరా ్మణ కమిటి సభ్యులు వల్లపుదాసు మహేష్‌గౌడ్, కాసాని ఎల్లయ ్యగౌడ్, కాందారుపల్లి నర్సయ ్యగౌడ్, వెంకన్నగౌడ్, హుస్సేన్‌గౌడ్, హనుమంతుగౌడ్, సైదులుగౌడ్, వీరస్వామిగౌడ్, రవిగౌడ్, తేజగౌడ్, సత్యంగౌడ్, రామాంజిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత రహదారుల ఆధునీకరణే లక్ష్యం

**- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**

నేరేడుచర్లరూరల్ డిసెంబర్ 12 ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంత రహదారుల ఆధునీకరణే లక్ష్యమని హుజూర్‌నగర్ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి అనా ్నరు.ఆయన సోమవారం సాయంత్రం నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో రూ.5 లక్షల డిఎంఎఫ్‌టి నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ లక్షలాది రూపాయలతో నిర్మిస్తున్న రహదారులను ఆయా ప్రాంతాల ప్రజలు పరిరక్షించుకోవాలన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయమన్నారు. దిర్శించర్లలోని ప్రభుత్వ చౌక ధరల దుకాణంలో పంపిణీని పరిశీలించారు. 1వ వార్డుకు చెందిన ప్రజలు తమ వార్డులో సమస్యలు పరిష్కరించాలని కోరగా వార్డు మొత్తం కలియదిరిగి సమస్యను పరిష్కరించేందుకు నిధులు మంజూరు చేస్తామన్నారు. గ్రామంలోని చర్చిని సందర్శించి ప్రతే ్యక పూజలు చే శారు. అనంతరం నేరేడుచర్లలోని రామాపురం రోడ్డులో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి లక్కుమళ్ల జ్యోతిభిక్షం , జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, వైస్ ఎంపిపి తాళ్లూరి లక్ష్మినారాయణ, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎల్లబోయిన లింగయ్య, కల్లూరు గ్రామ సర్పంచ్ పల్లెపంగు నాగరాజు, సహకార సంఘ చైర్మన్లు అనంతు శ్రీనివాస్‌గౌడ్, శాఖమూరి శ్రీకాంత్, టిఆర్ఎస్ నాయకులు వినోద్, నన్నెపంగు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికలలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం

**- మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్**

హుజూర్‌నగర్ డిసెంబర్ 12 ప్రభాతవార్త



తెలంగాణలో రాబోయే ఎన్నికలలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్ ్గని మాట్లాడారు. టిఆర్ఎస్ ప్రభుత ్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాటలతో కాలం గడుపుతుందని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉద్యమ ఆకాంక్షలు నెరవేర ్చలేదన్నారు. తెలంగాణ వస్తే నీరు, నిధులు, నియామకాలు జరుగు తాయనుకుంటే కేవలం కెసిఆర్ కుటుంబంలో నలుగురికి న్యాయంజరిగిందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు టిఆర్ఎస్ పార్టీలో ఒరిగిందేమీ లేదన్నారు. డబుల్ బెడ్‌రూం, నిరుద్యోగ భృతి వాగ్దానాల ఊసేలేదన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు అయిన తర్వాత ఉద్యోగాల నోటిఫికేషన్ ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రధాని మోడీ పాలనలో దేశం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. మోడీ ప్రభుత్వం కాశ్మీర్ నుండి కనా ్యకుమారి వరకు రోడ్లు వేయించిందన్నారు. ఫోర్స్ డెవలప్ మెంట్ ఘనత మోడీకి దక్కుతుందన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద రూ.2 లక్షల 38 వేలు కల్పించారన్నారు. బిజెపి అధికారం లోకి వస్తే 100 శాతం ప్రాజెక్ట్‌లు పూర్తి చేస్తామన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామన్నారు. కెసిఆర్ ప్రభుత్వం బతుకమ్మ చీరెలు, రంజాన్ తోఫ్రా, క్రిస్మస్ కానుకలు అన్ని చెప్పి రూ.3 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాడని, అందుకు బదులుగా పేదలకు హాస్పటల్‌కు ఖర్చు చేయవచ్చు కదా అన్నారు. బిజెపిని అధికారంలోకి తీసుకు వస్తే తెలంగాణ ప్రగతి, అట్టడుగు వర్గాల వారికి మేలు జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికలలో బిజెపి పార్ ్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి, మల్సూర్‌గౌడ్, అక్కిరాజు యశ్వంత్, ఇంటి రవి, కోటిరెడ్డి, నరేష్, వీరబాబు, బాలాజీ నాయక్, రామరాజు, గోపి తదితరులు పాల్ ్గనా ్నరు.

# ప్రభుత్వం చేసే అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్‌యస్ పార్టీలో చేరికలు

## బిఆర్‌యస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలు దేశానికి ఆదర్శం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

*మోతె, డిసెంబర్ 12 ప్రభాతవార్త:*

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని కోదాడ అభివృద్ధి ప్రదాత, శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ గారు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మోతే మండలంలోని నరసింహాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గుల్ల శీను, గ్రామ శాఖ అధ్యక్షులు శేఖర్, నాయకులు ముంత గురవయ్య, గుల్ల రమేష్, కుడుముల బిక్షం కాంగ్రెస్ నాయకులు 25 కుటుంబాలు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారి కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదల అభ్యున్నతికి టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు. రైతులకు నిరంతరం కరెంట్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది అని ఆయన అన్నారు. రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అని ఆయన అన్నారు. ప్రతీ కార్యకర్త కుటుం బానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొంది




మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కును అందజేస్తున్నామని అన్నారు. సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో బిఆర్ఎస్ పార్టీ ఉన్నదని అన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు రూపురేఖలు మారిపోయాయని అన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నదని అన్నారు. గ్రామాల్లో గతంలో అడుగంటిన చెరువులన్నీ ప్రస్తుతం జలకళ తో దర్శనమిస్తున్నాయని అన్నారు. అనేక గ్రామాల్లోనూ ఇంటింటికీ మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగు నీరు అందుతున్నదని అన్నారు. ప్రతీ పల్లెకు పక్కా రోడ్డును నిర్మించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. గ్రామాల్లోనూ మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని అన్నారు. రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే ధృఢ సంకల్పంతో రైతు బంధు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు. ఈ రెండు పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.1,00,116 మేనమామ కట్నంగా ప్రభుత్వం అందజేస్తున్నదని చెప్పారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నదని అన్నారు. కోదాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని అన్నారు. టీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో కోదాడ నియోజకవర్గ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మోతే మాజి జెడ్పిటిసి నవీల్లె పుష్ప రామకోటి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మిక్కిలినేని సతీష్, మండల యుత్ అధ్యక్షులు పాషా, గ్రామ శాఖ అధ్యక్షులు కీత వీరశేఖర్ , తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కేసీఆర్‌తోనే గ్రామాల అభివృద్ధి

*చందంపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త:*

సిఎం కేసీఆర్ తోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం ఊరు మన ప్రభుత్వం-మన పథకాల కార్యక్రమం భాగంగా నేరడుగొమ్ము మండలం చిన్నమునిగల్ గ్రామంలో రూ. 20లక్షల,వైజాక్ కాలనీ గ్రామంలో రూ.20లక్షల పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌కి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా అని ఆయన అన్నారు. ప్రతీ నెల పల్లె ప్రగతి కింద నిధులను మంజూరు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ వచ్చాక ఆసరా పెన్షన్లు,నిరంతర ఉచిత కరెంటు, ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సాయం చేసుకుంటున్నామంటూ, ఏ పైరవీ చేయకుండానే షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మితోనే ఆడపిల్ల పెళ్లి చేసుకుంటున్నారని ప్రభుత్వ సంక్షేమం అని ఆయన వివరించారు. అంబ భవాని, కంబాలపల్లి, పొగిళ్ళ లిఫ్టులతో నేరడుగొమ్ము, చందంపేట మండలాలు సస్యశ్యామలం కావడం జరుగుతుంది అని ఆయన అన్నారు.గ్రామాలు సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది



అని ఆయన తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం అని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమంతో పాటు అన్ని మతాల పండుగలను అధికారికంగా నిర్వహిస్తూ సమైక్యతా భావాన్ని చాటుతున్నారని పేర్కొన్నారు.టీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తుంది అని ఆయన అన్నారు. గ్రామాలలో నివసిస్తున్న ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నారని ఆయన వివరించారు. 2014 కు ముందు పాలించిన జెండాలు గ్రామాలను నిండా ముంచితె, ప్రతీ గ్రామానికి కోట్ల రూపాయలు తెచ్చి లెపింది గులాబీ జెండా అని అన్నారు. ప్రధాని మోడీ సొంత రాష్ట్రం అయిన గుజరాత్ లో సైతం నేటికీ వ్యవసాయానికి ఇస్తున్న కరెంట్ కేవలం 6గంటలు మాత్రమే అని ఆయన హెద్దేవా చేశారు. 2014 కు ముందు మేమే గొప్ప నాయకులం అని చెప్పుకునే పాలకుల హాయంలో కనీసం త్రాగడానికి నీరు లేదని ఆయన విమర్శించారు. రైతు బంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, 24 గంటల కరెంట్ వంటి పథకాలతో పాటు పంచాయితీల పరిదిలో అంతర్గత రహదారులు , సౌకర్యాల కోసం కోట్లాది రూపాయలు ఇచ్చి ముఖ్యమంత్రి కేసీఆర్ పల్లెల లో జీవన ప్రమాణాలు పెంచారని కొనియాడారు. దేశ ప్రజలు , మేదావులు కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాణావత్ పద్మహన్మ నాయక్, జడ్పీటీసీ కేతవత్ బాలు, చైర్మన్ ముక్కమల్ల బాలయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షులు లోకసాని తిరపతయ్య, వైస్ ఎంపీపీ అరేకంటి రాములు, ఎంపీటీసీ వాంకునవత్ బిక్కు, సర్పంచులు దూద బావోజి, కేతవత్ జంకుసోమ్లా నాయక్, మాజీ మార్కెట్ డైరెక్టర్ వాడిత్య బాలు, పల్స వెంకటయ్య, బైరెడ్డి కొండల్ రెడ్డి, బోడ్డుపల్లి కృష్ణ, బషీర్, పంబలా అంజయ్య, కో-ఆప్షన్ సభ్యులు పాషా, లావుడ్య రమేష్, ముక్కమల్ల సాయన్న, వంకూనవత్ నాగు నాయక్, భరత్, చెన్న నాయక్, దేవుడు, లచ్చున్న, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చెక్కు అందజేత

*మోతె, డిసెంబర్ 12 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కూడలి గ్రామంలోని 2వ అంగన్వాడీ కేంద్రంలో పనిచేస్తున్న అంగన్వాడీ హెల్పర్ ఇటువలె అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబంలో నామిని అయిన భానోత్ రవికి మహిళా శిశు వికలాంగులు మరియు వయోవృద్ధులు సంక్షేమ శాఖ తరపున జిల్లా సంక్షేమ అధికారిని శ్రీమతి జ్యోతి పద్మ ఆదేశానుసారం సిడిఇఓ శ్రీమతి శ్రీ వాణి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పొనుగోటి నరసింహారావు సమక్షంలో అంత్యక్రియ ఖర్చులకు 20వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్‌లు మంగతాయమ్మ, జ్యోతి, అంగన్వాడి టీచర్స్ అంజమ్మ , సులోచన, కూడలి మాజీ సర్పంచ్ సంగెం లింగయ్య, సర్వారం మాజీ సర్పంచ్ హలవత్ బాలాజీ నాయక్, భానోత్ వెంకన్న , బానోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు



## డ్రైవర్ నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి

*ఆలేరు టౌన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:*



ఆలేరు పట్టణ కేంద్రంలో ప్రైవేటు ట్రావెల్ బస్సు ఢీ కొట్టడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి స్థానిక పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం వలబోజు బ్రహ్మ చారి తండ్రి లేట్ వెంకట్ నర్సయ్య వయస్సు:65 సం.లు వృత్తి: మోటార్ మెకానిక్ అను వ్యక్తి తన టీవీఎస్ క్సల్ బైక్ టీఎస్ 05 ఈబి 2031 మీధ జనగామ నుండి ఆలేర్ వస్తుండగా ఆలేర్ ఎన్‌హెచ్ 163 బైపాస్ రోడ్ లోగల దాడిగే బ్రదర్స్ ధాబా దగ్గర ఎస్‌కేటీ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఏపీ29 యూ6519 వాహనం డ్రైవరు నిర్లక్షంగ అతివేగంగా నడుపుతూ బైక్‌కు టక్కరు ఇవ్వగా బైక్ డ్రైవరు బ్రహ్మ చారి తలకి దెబ్బ తగిలి అక్కడిక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామన్నారు.

## బియ్యం నిత్యవసర సరుకుల పంపిణీ

*నాగారం, డిసెంబర్ 12 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని పనిగిరి గ్రామానికి చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు తాటిపల్లి వెంకన్న తన పుట్టినరోజు సందర్భంగా ఫనిగిరి గ్రామనీలోని అనాధాశ్రమంలో 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు, పండ్లు సోమవారం పంపిణీ చేస అన్నదాననీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాటిపల్లి వెంకన్న మాట్లాడుతూ తాను సంపాదించిన దానిలో పుట్టిన రోజు సందర్భంగా అనాధలకు ఎంతో కొంత ఆర్థిక సాయం చేయాలని ఉద్దేశంతో సరుకులు పంపిణీ చేశానని తెలిపారు. అందరూ పుట్టినరోజు సందర్భంగా ఎంతో ఖర్చు చేస్తుంటామని ఆ ఖర్చులో కొంత అనాధలకు అందివ్వడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## లివర్ వ్యాధితో బాధపడుతున్న మహిళకు ఆర్థిక సహాయం అందజేసిన ముత్తు

*చింతపల్లి డిసెంబర్ 12 ప్రభాతవార్త*



నాంపల్లి మండలం చిట్టెంపాడు గ్రామానికి చెందిన బి.రాణి గత కొంతకాలంగా గర్భసంచి, లివర్ వా ్యధితో బాధపడుతుంది. నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ ఆస్పత్రికి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనాల్సి న పరిస్థితి ఆమెకు ఎదురైంది. దీంతో ఆపరేషన్ చేయించుకోవడానికి డబ్బులు లేక ఇబ్బందులు పడుతుండగా ఆ విషయ ం తెలుసుకున ్న శ్రీపగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తును ఆశ్రయించగా తనకు లి వర్ ఆపరేషన్‌కు అయ్యే ఖర్చులు పూర్తిగా తానే అందిస్తానని హామీ ఇచ్చి రూ.1 లక్ష 60 వేలను అందించి హైద్రా బాద్‌లోని జీవన్ హాస్పటల్‌లో ఆపరేషన్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా బాధితురాలు రాణి పగడాల కనకయ్య ట్రస్ట్ చైర్మన్ పగడాల ముత్తుకు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞ తలు తెలియజేశారు. ఈ సందర ్భంగా పగడాల ముత్తు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి తమ సంస్థ ముందుండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా నిరుపేద విద్యార్థుల చదువుల కోసం చేయూతను అందిం చడం జరుగుతుందన్నారు. మా ఫౌండేషన్ సేవలు గత రెండు సంవత్సరాల నుండి వివిధ కార్యక్రమాలతో చేపడుతున్నామని ముమ్ముందు కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ మాద్గుల శిరీష, సొసైటి సభ్యులు ప్రవీణ్‌రెడ్డి, మొగిలి కిషన్, శివలింగం, సైదులు, బి.కొండయ్యా, పి. పా పయ్యా, బి.లక్ష్మణ్, మల్లికార్జున్, రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 12 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు అత్యధిక నిధులు కేటాయిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ నిధుల నుండి లింగగిరి, అమరవరం, బూరుగడ్డ, కరక్కాయలగూడెం, హుజూర్‌నగర్ బాలుర, బాలికల పాఠశాలలకు మంజూరైన సైన్స్ పరికరాలను సోమవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేతుల మీదుగా ఆయా పాఠశాలల హెచ్‌ఎంలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ ల్యాబ్‌లను ఉపయోగించుకొని పాఠశాల స్థాయిలోనే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని నైపుణ్యాలుపెంపొందించుకోవాలన్నారు. మన బడి, మన బస్తీ కార్యక్రమం ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునీకరణ, మౌలిక వసతులు కల్పించడంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా 1000కి పైగా గురుకులాలు, 500లకు పైగా కెబిజివి పాఠశాలలు, 200పైగా మోడల్ పాఠశాలలు ఏర్పాటు చేసి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు నాణ్యమైన బోధన అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో



జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్‌లు కరాన్నటి అంజిరెడ్డి, గుజ్జుల సుజాత అంజిరెడ్డి, సలీమా రంజాన్, కీతా జయమ్మ ధనమూర్తి, ఎంపిటిసిలు వల్లభనేని విజయలక్ష్మి, రణపంగు కాశమ్మ, ప్రధానోపాధ్యాయులు పెనుగొండ శ్రీనివాస్, మల్లెల ఉదయశ్రీ, నలబోలు శ్రీనివాసరెడ్డి, అబ్దుల్ లతీఫ్, బీరం శ్రీనివాసరెడ్డి, నర్సయ్య, శ్రీనివాస్, ప్రభాకర్‌రావు, వసంతరావులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించాలి

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 12 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలో సిసి కెమెరాల ఏర్పాటుకు దాతలు సహకరించాలని ఏఎస్‌ఐ వెంకటరెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిసి కెమెరాల ఏర్పాటుకు రూ.1 లక్ష 20 వేలు, వెజిటబుల్‌మార్కెట్ యజమాని కిష్టపాటి సైదిరెడ్డి రూ.20 వేలు సోమవారం ఎస్‌ఐ వెంకటరెడ్డికి అందజేశారు. సిసి కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పొలిశెట్టి లక్ష్మినర్సింహారావు, కుక్కడపు కోటేశ్వరరావు,



కిష్టపాటి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షుడు పొల్లా నర్సింహారావుయాదవ్

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 12 ప్రభాతవార్త*

జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈనెల 18న సూర్యాపేట నుండి కోదాడ వరకు జాతీయఅధ్యక్షులు మేకల రాములు ఆధ్వర్యంలో నిర్వహించే పాదయాత్రను జయప్రదం చేయాలని జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు పొల్లా నర్సింహరావు యాదవ్ కోరారు. ఆయన సోమవారం నేరేడుచర్లలో యాదవ హక్కుల పోరాట సమితి నియామక పత్రాలను అందజేసిన సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో 20 శాతం ఉన్న గొల్ల కురుములు యాదవులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి ప్రతి బడ్జెట్‌లో రూ.5వేల కోట్లు కేటాయించాలని, రిజర్వేషన్ పునరుద్ధరణ తదితర డిమాండ్లతో 33 జిల్లాల పాదయాత్రలో భాగంగా సూర్యాపేట జిల్లాలో ఈ పాదయాత్ర చేపట్టినట్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నియామక పత్రాలు అందజేత



.జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా పార్దనబోయిన విజయ్‌కుమార్, నేరేడుచర్ల మండల అధ్యక్షుడిగా కొర్రపిడత సైదులు, పాలకీడు మండల అధ్యక్షుడిగా కొండమీది బాలరాజు, హుజూర్‌నగర్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షునిగా పెరుగు నాగరాజులు నియామితులు కాగా జిల్లా అధ్యక్షుడు పొల్లా నియామకపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్ల శ్రీనివాస్‌యాదవ్, రాష్ట్రప్రధాన కార్యదర్శి పచ్చిపాల ఉపేందర్, యువజన విభాగం అధ్యక్షుడు యల్లావుల రాములు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 12 ప్రభాతవార్త*

వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం నేరేడుచర్ల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు మాట్లాడుతూ వ్యవసాయంలో భాగమైన వ్యవసాయ కూలీలను ప్రభుత్వం ఆదుకోవడం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఉచిత వైద్యం, పిల్లలకు ఉచిత విద్య అందించాలని, పట్టణ ప్రాంతాలలో కూడా ఉపాధిహామీ పథకాలను విస్తరించాలని, ప్రతి గ్రామంలో గ్రామీణ



దవాఖనాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి, రైతుసంఘం మండల అధ్యక్షుడు కత్తి శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి కటికోల వెంకన్న, సతీష్, వెంకటయ్య, భిక్షం, నర్సమ్మ, పద్మావతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో రహదారి మరమ్మతులు

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 12 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని 14వ వార్డులో కౌన్సిలర్ వేమూరి నాగవేణి నారాయణ, మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డిలు రూ.50 వేల సొంత ఖర్చులతో రహదారి మరమ్మతుల పనులు చేపట్టారు. ఈ రహదారి ఎత్తుపల్లాలుగా ఉండి సమతుల్యంగా లేకపోవడంతో పాదచారులు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతుండటం గమనించి ఈ మరమ్మతులు చేపట్టినట్లు పేర్కొన్నారు.



## నేడు అలం కిరణ్ వర్ధంతి

*మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 12 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని శివానిటెక్నోస్కూల్‌లో అల్లం కిరణ్ వర్ధంతి సభ నిర్వహిస్తున్నట్లు అల్లం కిరణ్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కేతనపల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కిరణ్ వర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ, అంబటి సురేందర్‌రాజు తదితర ప్రముఖులు హాజరవుతున్నారని, వ్యాసరచనలో గెలుపొందిన వారికి ప్రముఖుల చేత మెడల్స్, మెమోంటోలు అందజేయనున్నట్లు తెలిపారు.

## అంగన్‌వాడీ టీచర్లు అంకితభావంతో పని చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 12 ప్రభాతవార్త*



అంగన్‌వాడీ టీచర్లు అంకిత భావంతో పని చేయాలని అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలుగా నూతనంగా ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేశారు. అంగన్‌వాడీకేంద్రాల ద్వారా పిల్లలకు, కిశోర బాలికలకు, బాలింతలు, గర్భిణీలకు మెరుగైన సౌకర్యాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, ఐసిడిఎస్ సిడిపివో విజయలక్ష్మి, మఠంపల్లి, గరిడేపల్లి ఎంపిపిలు పెండెం సుజాత శ్రీనివాస్, పార్వతి కొండానాయక్, నాయకులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

## ప్రత్యేక తరగతులునిర్వహించాలి

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 12 ప్రభాతవార్త*



ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు తప్పనిసరిగా ఉదయం 8.30 నుండి 9.30 వరకు, సాయంత్రం 4.45 నుండి 5.45 వరకు ప్రత్యేక తరగతులు లని మండల విద్యాధికారి సైదానాయక్ అన్నారు. సోమవారం ఎంఈవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి సంబంధిత సబ్జెక్ట్ ఉపాధ్యాయులచే విద్యార్థులకు వచ్చిన అనుమానాలను నివృత్తి చేస్తూ ఆ అంశాలపై స్లిప్ టెస్ట్‌లు నిర్వహించాలన్నారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం వంద శాతం ఉండేలా ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.

## జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్‌గా నాగేశ్వరరావు నియామకం

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 12 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్‌గా నేరేడుచర్లకు చెందిన సరికొప్పుల నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి, అభివృద్ధిపథంలోకి తీసుకువెళ్లడానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నేరేడుచర్ల జనసేన పార్టీకి చెందిన జన సైనికులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దాసరి వాసు, పవన్‌కళ్యాణ్, సాయి చరణ్, కొమ్మరాజు శ్రీను, బెజ్జం కిరణ్, సతీష్‌రెడ్డి, అంజి,ప్రసాద్ పాల్గొన్నారు.

# గౌడ్‌లు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలి

**- రానున్న ఎన్నికలలో జనాభా దామాషా ప్రకారం గౌడ్‌లకు సీట్లు కేటాయించాలి**

**- భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.యాదగిరిగౌడ్**



*మఠంపల్లి డిసెంబర్ 12 ప్రభాతవార్త*

రాష్ట్ర జనాభాలో 10 శాతం ఓట్లు ఉన్న గౌడ్‌లు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని అప్పుడే మనకు తగిన న్యాయం జరుగుతుందని భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, తెలంగాణ గౌడ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.యాదగిరిగౌడ్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మాణం చేస్తున్న కంఠమహేశ్వరస్వామి దేవాలయ శంకుస్థాపన (భూమిపూజ) కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి గౌడ బాంధవులు విచ్చేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో 30 వేల నుండి 40 వేల వరకు ఓట్లు ఉన్న గౌడ సామాజిక వర్గానికి రాజకీయంగా తగిన ప్రాధాన్యత లభించడం లేదని, రానున్న ఎన్నికలలో జనాభా దామాషా ప్రకారం గౌడ సామాజిక వర్గానికి ఎమ్మెల్యే సీట్లను కేటాయించాలని అన్నారు. ఐక్యంగా ఏదైనా సాధించవచ్చని, ఐక్యంగా ఉండి మన హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అప్పుడే సామాజిక వర్గానికి తగిన న్యాయం జరుగుతుందని వారన్నారు. అనంతరం తెలంగాణ ఫిలిమ్ ఛాంబర్ చైర్మన్ ప్రతాని రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ కంఠ మహేశ్వరస్వామి దేవాలయం శంకు స్థాపన కార్యక్రమాన్ని ఇంత గొప్పగా ఏర్పాటు చేసిన కమిటి సభ్యులకు అభినందనలు తెలుపుతూ గౌడ కులస్థుల ందరు ఐకమత్యంగా ఉండాలని, ప్రతి ఒక్కరు ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగినప్పుడే మన తోటివారికి మనం సహకరించవచ్చని, గౌడ కులస్థుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ముందుగా కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను మండలకేంద్రంలోని పెట్రోల్ బంక్ వద్ద నుండి కోలాటాలు, భారీ ర్యాలీతో ఆలయం నిర్మిస్తున్న ప్రదేశం వద్దకు వెళ్లి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను ఆలయ నిర్మాణ కమిటీ వారు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బోయినపల్లి కృష్ణమూర్తిగౌడ్, బిజెపి ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి బూర మల్సూర్‌గౌడ్, తిప్పర్తి ఎక్స్ జడ్‌పిటిసి తండు సైదులుగౌడ్, చింతగాని జడ్‌పిటిసి కిశోర్‌గౌడ్, గరిడేపల్లి ఎంపిపి పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్, పానుగంటి వెంకన్నగౌడ్, హుజూర్‌నగర్ ఎక్స్ ఎంపిపి నర్సింగ్ వెంకటేశ్వర్లుగౌడ్, గురవయ్యగౌడ్, ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు ల్లపుదాసు మహేష్‌గౌడ్, కాసాని ఎల్లయ్యగౌడ్, కాందారుపల్లి నర్సయ్యగౌడ్, వెంకన్నగౌడ్, హుస్సేన్‌గౌడ్, హనుమంతుగౌడ్, సైదులుగౌడ్, వీరస్వామిగౌడ్, రవిగౌడ్, తేజగౌడ్, సత్యంగౌడ్, రామాంజిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపు

*ఆత్మకూర్(ఎం), డిసెంబర్ 12 ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని 48 డబుల్ బెడ్ రూం ఇండ్లను అర్హులైన లబ్దిదారులకు సోమవారం ఎంపిపి పంపిణి చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో లబ్దిదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 45 ఇండ్లను లాటరీ పద్దతి ద్వారా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కె.నరేందర్ గుప్త, తహశీల్దార్ ఎం.జయమ్మ, ఎంపిడిఓ యాదగిరి, సర్పంచ్ జె.నగేష్, ఎంపిటిసి యాస కవిత, ఉపసర్పంచ్ డి.నవ్య, ఆర్ఐ సిహెచ్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి ట్యాలెంట్ స్కూల్‌లో ప్రత్యేక యోగా శిక్షణా తరగతులు



*భూదాన్‌పోచంపల్లి రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త :*

పురపాలక కేంద్రంలోని కృష్ణవేణి ట్యాలెంట్ స్కూల్‌లో సోమవారం జిల్లా పతాంజలి యోగ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కొయ్యడ సంధ్య ఆధ్వర్యంలో స్కూల్‌లోని విద్యార్థులకు ప్రత్యేక యోగా శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో యోగాసనాలు మరియు ప్రానాయామ ఆసనాలు, ద్యానంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లబిస్తుందని, ముఖ్యంగా విద్యార్థులకు ప్రతీరోజు యోగాసనాలు చేయడం ద్వారా చురుకుదనం ఉంటాన్నారు. ప్రాణాయామం అలవర్చుకోవడం ద్వారా ఏకాగ్రత, మానసిక దృడత్వం పెరుగుతుందని, తద్వారా జ్ఞాపకశక్తి అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పాండు, ఇంచార్జ వంగూరి స్వాతి, ప్రిన్సిపాల్ విశ్వనాద్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బీర్ల అయిలయ్యన్ను సన్మానించి కాంగ్రెస్ నాయకులు

*ఆత్మకూర్(ఎం), డిసెంబర్ 12 ప్రభాతవార్త :*

ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అయిలయ్యను పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల ఆయనను మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని విజయపదం వైపు నడిపిస్తామని మండల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం, జెడ్పిటిసి కె.నరేందర్‌గుప్త, మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జన్నాయికొడె నగేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, బిసి సెల్ అధ్యక్షులు కట్టెకోల హనుమంతు గౌడ్, ఓబిసి అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, నాయకులు ఎద్దు వెంకటేశ్వర్లు, పర్కాల అంజయ్య, డి.బాస్కర్, శ్రీనివాస్, అనీల్, భరత్ ఉన్నారు.

## ఎరుకల నాంచారమ్మ గర్భగుడి గడప పూజ

*భూదాన్‌పోచంపల్లి రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త :*



మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో ఎరుకల నాంచారమ్మ గర్భగుడి గడప పూజ రాష్ట్ర అద్యక్షులు కూతాడి రాములు ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకిని రాజు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నర్సింహ, రాష్ట్ర కోశాధికారి కూతాడి రవీంద్ర, జిల్లా అధ్యక్షులు కూతాటి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాడి యాదగిరి, యువజన సంఘం అధ్యక్షులు కూతాటి అంజన్‌కుమార్, జిల్లా కార్యదర్శులు కురాకుల మల్లికార్జున్, కుతాడి పరుశురాం, అంగడి లక్ష్మణ్, యువజన సంఘం జిల్లా కార్యదర్శి కురాకుల కుమారస్వామి, కావడి శ్రీధర్, మహేష్, యాదగిరి, వెంకటేశ్, నరసింహులు పాల్గొన్నారు.

## బీరు మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి ఎమ్మెల్యే



*బొమ్మలరామారం, డిసెంబర్ 12 ప్రభాతవార్త :*

ఆంధ్రప్రభ విలేకరి గూదె బీరుమల్లయ్య మాతృమూర్తి ఇటీవల మృతిచెందడంతో ఆమె కుటుంబాన్ని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునితామహేందర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఆమె వెంట దేవస్థాన కమిటి చైర్మన్ మంగ మదుసూదన్‌రెడ్డి, టిఆర్ఎస్ ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మైలారం రామకృష్ణ, టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీకాంత్ గౌడ్, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కుక్కదూగ ఉపెందర్, టిఆర్ఎస్ నాయకులు ఉప్పల గురువారెడ్డి, రాసాల మల్లేశ్, గంగోజి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిసి కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన

*మోత్కూర్, డిసెంబర్ 12 ప్రభాతవార్త :*



మండలంలోని పాలడుగు గ్రామంలో ప్రభుత్వ ప్రత్యేక నిధులతో మంజూరైన బిసి కమ్యూనిటిహాల్ భవనానికి స్థానిక సర్పంచ్ మర్రిపల్లి యాదయ్య సోమవారం భూమి పూజ నిర్వహించారు. అనంతరం సర్పంచ్ మర్రిపల్లి యాదయ్య మాట్లాడుతూ పాలడుగు గ్రామానికి ప్రభుత్వ స్పెషల్ కోటా క్రింద మంజూరైన రూ.25 లక్షల నిధుల్లో భాగంగా సిసి రోడ్లు, బిసి భవనం, మట్టి రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎడ్ల భగవంతు, మాజి ఎంపిటిసి అంతటి నర్సయ్య, రైతు కోఆర్డినేటర్ సింగిరెడ్డి నర్సింహారెడ్డి, బొడిగె వీరయ్య, అంతటి నర్సయ్య, కందికట్ల నరేష్, పబ్బు హనుమయ్య, పబ్బు హరి, ముక్కెర్ల బక్కయ్య, వర్క్ ఇన్‌స్పెక్టర్ బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆరుట్ల కమలాదేవి రాంచంద్రారెడ్డి స్మారక క్రీడోత్సవాలు

*మోటకొండూర్, డిసెంబర్ 12 ప్రభాతవార్త :*



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరుట్ల కమలాదేవి రాంచంద్రారెడ్డి స్మారక క్రీడోత్సవాల సందర్భంగా ఆరుట్ల ఫౌండేషన్ చైర్మన్ ఆరుట్ల సుశీలదేవి ఆద్వర్యంలో సోమవారం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 17,18,19 తేదిల్లో ఆలేరు నియోజకవర్గ స్థాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాలబాలికలకు కబడ్డి, ఖోఖో, బాలిబాల్, క్యారమ్స్ డబుల్స్, రన్నింగ్ 100 మీటర్లు, లాంగ్ జంప్, షాట్‌పుట్, వ్యాసరచన, చిత్రలేఖనం పలు క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడల్లో ప్రతీఒక్కరూ బాగస్వాములు కావాలని సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి పన్నాల అంజిరెడ్డి, పాఠశాల ప్రధానోపాద్యాయులు రఘురాంరెడ్డి, స్కూల్ గేమ్స్ సెక్రెటరీ డాక్టర్ స్టాలిన్‌బాబు, వ్యాయామ ఉపాద్యాయులు బాలకృష్ణ, పిడి రఘువీర్ సింగ్, మదుసూదన్, దశరథరెడ్డి, జోసెఫ్, చంద్రశేఖర్, రాంప్రసాద్, కొరటికంటి వినోద్‌కుమార్ గౌడ్ ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# హామిలను నెరవేర్చకపోతే ప్రజాక్షేత్రంలో ఎండగడతాం

## పిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య

*గుండాల, డిసెంబర్ 12 ప్రభాతవార్త :*

ఇచ్చిన హామిలను నెరవేర్చకపోతే టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతామని టిపిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రైతులకు ఇచ్చిన హామిలను పూర్తిగా విస్మరించారని, అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామిమేరకు ఏకకాలంలో రుణమాఫి నిధులను జమచేసి వ్యవసాయ రైతాంగాన్ని ఆదుకున్నామన్నారు. నాలుగేళ్లు గడిచిపోతున్నా రుణమాఫి నిదులను రైతుల ఖాతాల్లో జమచేయలేదన్నారు. అర్హులైన వారందరికీ ఇంధిరమ్మ పథకంలో ఇండ్లు మంజూరు చేస్తే టిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్‌బెడ్ రూంల నిర్మాణం పేరుతో 8 ఏళ్లు గడిచిపోతున్నా కనీసం ఊరుకు ఒక్క ఇల్లును సైతం నిరి ్మంచలేని దుస్తికి దిగజారిందన్నారు. దళితబంధు పతకం పేరుతో మరోమారు మోసం చేయడానికి టిఆర్ఎస్ ప్రభుత్వం దళిత కుటుంబాలను మబ్యపెడుతుందన్నారు. దళితుపట్ల చిత్తశుద్ది ఉంటే పార్టీల తారతమ్యం లేకుండా అర్హత కలిగిన ప్రతీ దళిత కుటుంబానికి దళితబంధు పథకాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



గతంలో ఎసి ్స కార్పోరేషన్ నిదుల కింద అనేక మంది దళిత వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతియువకులకు రుణాలు మంజూరు చేసేవారని ప్రస్తుతం టిఆర్ఎస్ ప్రభుత్వంలో లబ్దిదారులను ఎంపిక చేసి ఏళ్లు గడిచిపోతున్నా నయాపైసా నిధులు వారి ఖాతాల్లో జమచేసిన ధాఖలాలులేవని ఆయన ఆరోపించారు. ఇచ్చిన హామిలు అమలు చేయకపోతే త్వరలోనే కార్యాచరణ ప్రకటించి కాంగ్రెస్ కార్యకర్తల ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు ఉద్రుతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత మంచినీటి పంపిణీ ప్రారంభం

*సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థినీ, విద్యార్థులకు రక్షిత మంచినీటిని అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని సర్పంచు సికిలమెట్ల శ్రీహరి అన్నారు. నారాయణపురంకు చెందిన నాంది ఐ ప్యూర్ వాటర్ ద్వారా స్పందన వారి సహకారంతో గ్రామంలోని ప్రభుత్వ, అంగన్‌వాడి సెంటర్లల్లోని విద్యార్థులకు సమకూర్చిన ఉచిత మంచినీటిని పథకాన్ని సోమవారం సర్పంచు ప్రారంభించారు. మంచినీటిని ఉచితంగా పాఠశాలలకు అందించేందుకు ముందుకు వచ్చిన నిర్వాహకులను ఆయన అభినందించారు.

# సిపిఐ 98వ వారోత్సవాలను జయప్రదం చేయాలి

*దేవరకొండ, డిసెంబర్ 12 ప్రభాతవార్త:*




భారత కమ్యూనిస్టు పార్టీ 98వ వారోత్స వాలను విజయవంతం చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. దేవరకొండ పట్టణంలో సిపిఐ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన దేవరకొండ, చందంపేట, నేరేడు గొమ్ము మండలాల కౌన్సి ల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భూస్వామ్య పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు త్యాగాలతో ఏర్పడినది భారత కమ్యూనిస్టు పార్టీ అని దున్నేవాడిదే భూమి అనే నినాదంతో దేశవ్యాప్తంగా భూ పోరాటాలు నిర్వహించి వేలాది ఎకరాలు భూ పంపిణీ చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే దక్కిందన్నారు. ఈ సమావేశాల్లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సి ంహారెడ్డి, వ్యాసాన్ని పాండురంగారెడ్డి, రామావత్ అంజయ్య నాయక్, పల్లె నరసింహ, పార్లపల్లి కేశవరెడ్డి, ఉప్పునుంతల వెంకటేష్, బొమ్మ అచ్చయ్య, నూనె రామస్వామి, కౌన్సి ల్ సభ్యులు పందిరి జనార్దన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, వలమల్ల ఆంజనేయులు, జూలూరి వెంకట రాములు, తదితరులున్నారు.

# గ్రామీణ బిటి రహదారులకు రూ.105.12 కోట్లు మంజూర్లు



*దేవరకొండ, డిసెంబర్ 12 ప్రభాతవార్త:*

దేవరకొండ నియోజకవర్గంలో దేవరకొండ, చింతపల్లి, పీఏ పల్లి, కొండమల్లేపల్లి, డిండి, చందంపేట, నేరేడు గొమ్ము మండలాలలో గ్రామీణ బీటీ రోడ్ల నిర్మాణం, మరమ్మతుల పనులు చేసేందుకు రూ. 105 కోట్ల 12 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు, సోమవారం దేవరకొండ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పటికే కోట్ల రూపాయల నిధులతో దేవరకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచినట్లు ఆయన తెలిపారు, రానున్న రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు, పంచాయతీరాజ్ రోడ్ల మరమ్మతులకు 141.26 కిలోమీటర్లకు రూ.41.59 కోట్లు మంజూరు, ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణానికి 24.50 కిలోమీటర్లకు రూ.33 కోట్లు మంజూరు, ట్రైబల్ వెల్ఫేర్ రోడ్ల నిర్మాణానికి 48.66 కిలోమీటర్లకు రూ.30.53 కోట్లు కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు, నియోజకవర్గం లో మరికొన్ని బీటీ రోడ్ల నిర్మాణం కొరకు అదనంగా ప్రబుత్వం త్వరలోనే నిధులు కేటాయించనున్నట్లు ఆయన తెలిపారు, రాష్ట్రంలో ప్రబుత్వం బీటీ రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు, ఈ సమావేశంలో మున్సి పల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, జడ్పిటిసి మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు శిరం దాసు కృష్ణయ్య, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్ గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హనుమంతు వెంకటేష్ గౌడ్, టీవీఎస్ రెడ్డి, రాజినేని వెంకటేశ్వరరావు, ముత్యాల సర్వయ్య, పసునూరి యుగేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ రహత్ అలీ, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు,

# నేడు సర్వేల్‌కు డిజిపి మహేందర్‌రెడ్డి రాక

*సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో మహిళల కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికేట్ల ప్రధానం, అంగన్‌వాడి కేంద్ర భవన ప్రారంభోత్స వ కార్యక్రమాలకు డిజిపి మహేందర్‌రెడ్డి, సిపి మహేష్ భగవత్, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలతో పాటు డిసిపి నారాయణరెడ్డి, రాచకొండ షీ టీం డిసిపి షేక్ సలీమాలు హాజరౌతున్నారని సర్పంచు కట్టెల భిక్షపతి తెలిపారు. ఈ మేరకు సోమవారం పాఠశాల ఆవరణలో కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ఆలేరు ఆణిముత్యం వంగపల్లి అంజయ్య స్వామి

*యాదగిరిగుట్ట, డిసెంబర్ 12 ప్రభాతవార్త:*



యాదాద్రి బువనగిరి జిల్లా కాచారం (కైలాస పురం) రేణుకా ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు అధ్యాత్మిక ధార్మిక జాతీయ అధ్యక్షులు వంగపల్లి అంజయ్య స్వామికి కాచారం గ్రామంలో సోమవారం ఉమ్మడి నల్గొండ డీసీసీబీ చైర్మన్ గొంగడి మహేందర్ రెడ్డి వంగపల్లి అంజయ్య స్వామికి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. గొంగడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వంగపల్లి అంజయ్య స్వామికి కెపీ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం లభించడం, భక్తి అవార్డ్ దక్కడం అభినందనీయం అని అతను ఆలేరు ఆణిముత్యం అని, వంగపల్లి అంజయ్య స్వామి ప్రజలను భక్తి మార్గం వైపు వెళ్లే విధంగా కృషి చేస్తూ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రతి మంగళ వారం అన్నదానం నిర్వహిస్తూ, ప్రజల మనస్సుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న వంగపల్లి అంజయ్య స్వామికి భక్తి అవార్డు రావడం అభినందనీయమని ఇలాంటి అవార్డులు మరెన్నో పొందాలని ఆకాంక్షించారు.

# శివాలయంలో ప్రత్యేక పూజలు

*యాదగిరిగుట్ట, డిసెంబర్ 12 ప్రభాతవార్త:*

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి అనుబంధ ఆలయం శ్రీ పర్వతావర్ధిని రామలింగేశ్వర స్వామి వారి ఆలయం శివాలయంలో సోమవారం విశేష పూజలు జరిగాయి. శివునికి ఇష్టమైన రోజు కావడంతో ఆలయాన్ని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం ఆవరణలో ప్రత్యేక హోమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నరసింహమూర్తి ఆధ్వర్యంలో అర్చక స్వాములు భక్తులకు ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ సమీపంలోని నాగదేవత నవగ్రహాలు ఆంజనేయ స్వామి వారు దుర్గామాత గణపతి దేవతామూర్తులకు భక్తుల పూజలు చేశారు. శివ కుటుంబం స్పటిక లింగం కు ప్రత్యేక పూజలు చేసిన భక్తులు అష్టోత్తర పూజలు జరిపారు అంతకుముందు యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని భక్తుల అధిక సంఖ్యలో దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

# పిత మహాత్మాగాంధీ నిర్మాణానికి శంకుస్థాపన



*యాదగిరిగుట్ట, డిసెంబర్ 12 ప్రభాతవార్త:*

యాదాద్రి బువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు. సోమవారం మహాత్మా గాంధీ విగ్రహం దాత వంగపల్లి అంజయ్య స్వామి నిర్మాణంనికి శంకుస్థాపన కు ముఖ్య అతిథులు ఉమ్మడి నల్లగొండ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ దేశం కోసం తెల్లవాళ్లను తరిమియడం కోసం తన ప్రాణాలను తృణపాయంగా పెట్టి స్వతంత్రం కోసం అనేక ఉద్యమాలు చేపట్టి న్యాయం, ధర్మం కోసం చెడు వినకు చెడు మాట్లాడకు అనే పద్ధతిలో ఆయన దేశ ప్రజలను ఉద్యమాల వైపు నడిపించారు, ఆయన కోసం ఆయన ఏనాడు కూడా ఆలోచించలేదు దేశ ప్రజల ను స్వతంత్ర ఉద్యమానికి సిద్ధం చేసి ముందట ఉండి నడిపించాడు ఆయనే మన జాతిపితగా పేరుగాంచారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండం అరుణ అశోక్ రెడ్డి, ఎంపిటిసి ఎడ్ల సుగుణ, వర్తక సంఘం నాయకులు వంగపల్లి పాండయ్య, తిప్పిరి శెట్టి అమరేందర్, గ్రామ ప్రజలు బేజాడి కుమార్ వంటేరు శశిరేఖ, ఏర్ల బాల్ రెడ్డి, బాల సిద్ధులు, కాయితి కొండల్ రెడ్డి, దడిగే ఆంజనేయులు, కొండం విట్టల్ రెడ్డి, బెజాదు శ్రీశైలం, బర్మా బాబు, పోరెడ్డి సిద్ధులు, కాయితి మహేందర్ రెడ్డి, దుంపల దేశ రెడ్డి,కందుకూరి యాదగిరి, నమిలే మల్లయ్య, ఇప్ప నరసయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 12 (ప్రభాతవార్త):** యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలోని అయ్యప్ప స్వాములు, గ్రామస్తులు సమిష్టిగా శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజను పెండెం శ్రీనివాస్ గురు స్వామి, బల్ల కాళిదాసు గురు స్వామి ఆధ్వర్యంలో సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలో స్కూల్ ఆవరణ నుండి పూజ మందిరం వరకు అయ్యప్పను ఊరేగింపుగా గ్రామస్తులు ,అయ్యప్ప స్వాములు భక్తిశ్రద్ధలతో పూజ మండపానికి తీసుకొని వచ్చారు. అనంతరం గణపతి పూజ, సుబ్రహ్మణ్య స్వామి పూజ, అమ్మవారి పూజ, 18 రకాల అభిషేకాలు, పూలాభిషేకం నిర్వహించి, పడిన వెలిగించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వామి మహా పడిపూజ సందర్భంగా కాచారం గ్రామం అంతా అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది .యాదగిరిగుట్ట రాజపేట, తుర్కపల్లి, బువనగిరి, ఆలేరు మండలాల నుండి అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో ప్రతి ఒక్క ఇంటి నుండి పాలు నిత్యవసర సరుకులతో పూజకు సహాయ సహకారాలు అందించి అంగరంగ వైభవంగా పడిపూజ నిర్వహించారు. గత 14 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరము 12వ తారీకు 12వ నెల రోజున గ్రామంలో సమిష్టిగా అయ్యప్ప స్వామి పడిపూజను నిర్వహించడం ఆనవాయితీగా నడుస్తుందని ఇట్టి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ అయ్యప్ప పడిపూజ లో డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పాల్గొని అయ్యప్ప స్వామి వారికి కుంకుమభిషేకం, చందనాభిషేకం, బస్మాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఇమ్మడి రామ్ రెడ్డి, సర్పంచ్ కొండం అరుణ అశోక్ రెడ్డి, ఎంపీటీసీ ఎల్ల సుగుణమ్మ రాంరెడ్డి ,గురు స్వాములు అన్ రెడ్డి మల్లారెడ్డి, ఇప్పసోములు, రాయగిరి శ్రీనివాస్, రాజపేట శంకర్, గొట్టిపర్తి బాలరాజ్ నల్లూరు సత్యనారాయణ ,వి వెంకటేశం ,రాచర్ల నాగరాజు, ఎరుకల అనిల్ గౌడ్ ,రాకల రాజు కాయతి నర్సిరెడ్డి ,ఇప్ప బిక్షపతి, పుట్ట శీను ,బేజాడు బాలరాజ్, తిప్ప శీను, బర్మసిద్దులు, దడిగ వరుణ్ నవీన్, గురుస్వాములు, స్వాములు, గ్రామస్తులు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ట్రాఫిక్ రూల్స్‌పై విద్యార్థినులకు అవగాహన



**రాజపేట, డిసెంబర్ 12 (ప్రభాతవార్త)** రాజపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పిఎఫ్ఐ వారి ఆధ్వర్యంలో సోమవారం ట్రాఫిక్ రూల్స్ పై స్థానిక పోలీస్ స్టేషన్ నుండి శ్రీధర్ రెడ్డి , ప్రేమ్ కుమార్‌లు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి, సైన్ బోర్డ్స్ గురించి, విద్యార్థినిలకు ట్రాఫిక్ రూల్స్, పౌరుని బాధ్యతలు, 100 డయల్ గురించి, డెమో చేసి అవగాహన కల్పించారు. రూల్స్ ని అతిక్రమిస్తే తీసుకునే చర్యల గురించి, డ్రంక్ అండ్ డ్రైవ్ గురించి, టోల్గేట్, నేషనల్ హైవే పై ఉండే సౌకర్యాల గురించి , మంచి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మల్లెమాల ఉపాధ్యాయ బృందం పాఠశాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కె. మల్లెమాల, మాధవి, మంజుల, మాధవి లత, శిరోమణి, పద్మ, నాగమణి, వరలక్ష్మి పాల్గొన్నారు

# బీర్ల ఐలయ్యను సన్మానించిన రాజపేట కాంగ్రెస్ నాయకులు

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 12 (ప్రభాతవార్త):** పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైనందున ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బీర్ల ఐలయ్యను యాదగిరిగుట్టలో స్వగృహంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ఘనంగా సన్మానించారు. పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్ జిల్లా నాయకులు బాలరాజు గౌడ్, మేడిశెట్టి సురేష్ పాండవుల బసవరాజ్ బి ఉప్పలయ్య భూపతి యాదగిరి రంగ నరేష్ బత్తిని పాండు మహిళా అధ్యక్షురాలు అంబా బాయ్ అబ్దుల్ సదానందం రాపాక తిరుపతి రంగ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నెల రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కరించకుంటే మరో ఉద్యమం తప్పదు

**మంత్రి జగదీశ్వర్ రెడ్డి అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలి**

**సూర్యాపేట, డిసెంబర్ 12 (ప్రభాతవార్త):** పట్టణ సమస్య లను నెలరోజుల్లో పరిష్కరించకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మరో ఉద్యమం చేపడతామని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు చేపట్టిన మహా ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు జిల్లా కేంద్రంలో పేదలకు పింఛన్లు రేషన్ కార్డులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పేదలు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం పదిహేను వేల మంది డబల్ బెడ్ రూమ్ కోసం దరఖాస్తులు చేసుకుంటే కేవలం 191 ఇండ్లు మాత్రమే పంపిణీ చేసి చేతులు దు లుపుతున్నారని మండిపడ్డారు. డబల్ బెడ్ రూమ్ పైరవి పేరుతో టిఆర్ఎస్ నాయకులు వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సూర్యాపేటలో ల్యాండ్ సాండ్ మైనింగ్ మాఫియా పెరిగిపోయిందని, టిఆర్ఎస్ నాయకులు అవినీతి కోట్ల రూపాయలు సంపాదించుకుంటే నిరుపేదలు మరింత ఆర్థిక ఇబ్బందులతో ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారన్నారు. సీఎం కేసీఆర్ చెప్పినట్టు రైతులకు రుణమాఫీ దళితులకు మూడెకరాల భూమి హామీ ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో పేదలకు పంచిన భూములను హరితహారం వైకుంఠధామాల పేరుతో తిరిగి టిఆర్ఎస్ ప్రభుత్వం లాకునీటుందని మండిపడ్డారు.నిరుద్యోగులకు నోటిఫికేషన్లు రాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు 20 రోజులు 48 వార్డులు 250 కిలోమీటర్ల వాడు వాడు కాంగ్రెస్ పార్టీ పాదయాత్రలో ప్రజల సమస్యలు దగ్గరుండి చూశానని మంత్రి జగదీష్ రెడ్డి దమ్ముంటే వార్డువార్డులో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. త్వరలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించడంలో ముందుంటామన్నారు వార్డుల్లో సేకరించే మున్సిపల్ కార్మికులను టిఆర్ఎస్ నాయకులు సొంత అవసరాలకు వాడుకుంటున్నారని వెంటనే వారిని వార్డులకు విధులు నిర్వహించేలా పంపించాలన్నారు. జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు 4,000 మందితో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం మున్సిపల్ జీకేడి ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు.

# వార్డును పరిశుభ్రంగా వుంచడంలో ప్రజలు సహకరించాలి

**సూర్యాపేట, డిసెంబర్ 12 (ప్రభాతవార్త):** మున్సిపల్ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి వార్డును పరిశుభ్రంగా వుంచడంలో ప్రజలు సహకరించాలని 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ అన్నారు. సోమవారం నాడు 45 వ వార్డులో జరిగిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సత్యనారాయణ రెడ్డితో కలసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యానగర్ లో గతంలో రెండవ వార్డు, ప్రస్తుతం 45 వ వార్డులో కౌన్సిలర్ గా విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆశీర్వాదంతో రెండవ సారి కౌన్సిలర్ గా వార్డు ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధించినట్లు తెలిపారు. నిరంతరం వార్డు ప్రజలకు అందుబాటులో వుంటూ, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కమీషనర్ సత్యనారాయణ రెడ్డి సహకారంతో వార్డులో ఎటువంటి సమస్యలు వున్నా వెంటనే పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. వార్డులో నిత్యం పర్యటిస్తూ మున్సిపల్ సిబ్బందికి మార్గదర్శనం చేస్తూ, వార్డులో దోమల మందు ఫాగింగ్ చేయడంతో పాటు, డ్రెయినేజీలు శుభ్రంగా చేయించి, వీది దీపాలు కాలిపోయిన వాటి స్థానంలో ఎప్పటికప్పుడు కొత్తవి వేయిస్తున్నట్లు చెప్పారు. వార్డులో పర్యావరణ పరిరక్షణకు గ్రీన్ క్లబ్ సహకారంతో చేతిసంచులను పంపిణీ చేసినట్లు చెప్పారు. వార్డులో చిరువ్యాపారులకు గొడుగుల పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. వార్డులో పర్యటించి తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి క్రపాకర్, సలీం, బద్దం సుభాష్ రెడ్డి, రాచకొండ శ్రీనివాస్, తెరటపల్లి సతీష్, వార్డు ఆఫీసర్ ఉపేంద్రా చారి, వెంకన్న, ఆర్ పి పల్లు విజయ, రేణుక, శారద తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ సమాజసేవలో భాగస్వామ్యం కావాలి

**సూర్యాపేట,, డిసెంబర్ 12 (ప్రభాతవార్త):** ప్రతి ఒక్కరూ సమయం సేవలో భాగస్వామ్యం కావాలని టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద జిల్లా టిఆర్ఎస్ నాయకులు జానీ బాయ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా అభిమానుల మధ్య కేక్ కట్ చేసి సుమారు 100 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జానీ బాయ్ తన పుట్టినరోజు వేడుకలను ఆట్టహాసంగా జరుపుకోకుండా పేద ప్రజల మధ్య జరుపుకోవడం అభినంద నియమన్నారు. ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు వేడుకలను సమాజసేవలో భాగస్వామ్యం చేసి జరుపుకోవాలని అన్నారు. చలికాలం సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనియమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నూర్ భాషా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సిద్ది సాహెబ్ నాయకులు చాంద్ పాషా రఫీ లతీఫ్ నభీ సాహెబ్, నాగుల్ మీరా,హుస్సేన్,తహెర్ పాషా తదితులున్నారు.



# గ్రీవెన్స్ పరిష్కారానికి అభినందన తెలిపిన వృద్ధ కళాకారుడు

**సూర్యాపేట, డిసెంబర్ 12 (ప్రభాతవార్త):** సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సూర్యాపేట డివిజన్, మునగాల మండలం, మునగాల గ్రామానికి చెందిన వృద్ధ కళాకారుడు సొల్లేటి నారాయణ (87 సంవత్సరాలు) గత గ్రీవెన్స్ నందు వృద్ధ కళాకారుడు పెన్షన్ 16 నెలలుగా రావడం లేదని జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ దరఖాస్తు చేసుకున్నాడు, దానిని పరిశీలించిన కలెక్టర్ వెంటనే సంబంధిత శాఖ అయినా జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఏ రమేష్ కుమార్ కు అందజేశారు, అట్టి దరఖాస్తును హైదరాబాదులోని సంస్కృతిక శాఖ అధికారులతో మాట్లాడి 16 నెలల పెన్షన్ను నెలకు 3016 రూపాయల చొప్పున 48,256 రూపాయలు వృద్ధ కళాకారుని ఖాతాలో జమ చేయడం జరిగింది. దానికి కృతజ్ఞతలు వృద్ధ కళాకారుడు ఈరోజు జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్కు జిల్లా అదనపు కలెక్టర్కు కళాకారుడు సంతోషంగా మిఠాయి తినిపించాడు. ఈరోజు జరిగిన ప్రజావాణిలో వివిధ శాఖలకు 32 దరఖాస్తులు డిఆర్డిఓ 9 దరఖాస్తులు మొత్తం 41 దరఖాస్తులు అందజేయడం జరిగిందని, సంబంధిత శాఖలు వారి దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎస్ మోహన్ రావు జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# హాలియా వాసవి క్లబ్‌కు ఉత్తమ అవార్డు

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 12:*

వాసవి క్లబ్ అధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించినందుకు హైదరాబాద్‌లో నిర్వహించిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఐకాన్ సమావేశంలో హాలియా వాసవి క్లబ్ అధ్యక్షులు కొండూరు శోభన్‌బాబుకు మంగళవారం ఉత్తమ అవార్డును అందజేశారు. ఈసందర్భంగా శోభన్‌బాబు మాట్లాడుతూ అవార్డు అందుకోవడం చాలా సంతోషకరంగా ఉందని ఇంకా ముందు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. శోభన్‌బాబుకు అవార్డు రావడం పట్ల క్లబ్ సెక్రటరీ కందుకూరి సైదులు, సముద్రాల అరవింద్, కొత్తమాసు శ్రీనివాస్, మాశెట్టి శ్రీనివాస్, జిల్లా రైస్‌మిల్లర్స్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, మున్సిపాలిటీ చైర్మన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, చీదళ్ల లింగయ్య, వీరమళ్ల కృష్ణయ్య, మిట్టపల్లి వాసులు, పాంపాటి శ్రీనివాస్, తెలపోలు శేఖర్, సముద్రాల దామోదర్, కొండూరు వెంకటేశ్వర్లు, మంచుకొండ వెంకటేశ్వర్లు, సముద్రాల శ్రీనివాస్, యాద ఈదయ్య, బచ్చు వెంకన్న, బచ్చు సతీష్, కొండూరు గణేష్‌లు హర్షం వ్యక్తం చేశారు.



## బిసి సంఘాల అధ్వర్యంలో..శంకర్‌నాయక్‌కు ఘన సన్మానం

*మిర్యాలగూడ అర్బన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త*

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడుగా రెండోసారి ఎన్నికైన శంకర్‌నాయక్‌ను సోమవారం పట్టణంలోని ఫంక్షన్‌హాల్‌లో బిసి సంఘాల అధ్వర్యంలో మాజీ సిఎల్‌పి నేత కుందూరు జానారెడ్డి చేతులమీదుగా ఘనంగా సన్మానించారు. రాబోయే ఎన్నికల్లో బిసిలకు కాంగ్రెస్ పార్టీ 60 సీట్లు ఇవ్వాలని వినతిపత్రాన్ని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నియామకాల్లో బలహీనవర్గాలకు చెందిన వ్యక్తులకు ఎక్కువ పదవులు కేటాయించడం హర్షనీయమన్నారు. బిసిల అభివృద్ధికి చట్టసభల్లో తగిన స్థానాలు కల్పించేలా కాంగ్రెస్ పార్టీ చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, బిసి యువజన సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి దుండిగాల వెంకటేశ్వర్లు, లింగరాజు, మధుగౌడ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యారంగానికి అధిక బడ్జెట్ కేటాయించాలి

**-మహాసభలను విజయవంతం చేయాలని..4వేల మంది విద్యార్థులచే ర్యాలీ**

**-ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఖమ్మంపాటి శంకర్**

*మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త*

దేశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యావ్యతిరేక విధానాలు మానుకొని పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖమ్మంపాటి శంకర్, అకారపు నరేష్‌లు అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటి అధ్వర్యంలో ఉద్యమాల ఊయల ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే ఎస్ఎఫ్ఐ అలిండియా 17వ మహాసభలను విజయవంతం చేయాలని పట్టణంలో సుమారు 4వేల మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ 13న హైద్రాబాద్‌లో నిర్వహించే విద్యార్థి భారీ ప్రదర్శనకు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. తక్షణమే పేద మధ్య తరగతి విద్యార్థుల విద్యను దృష్టిలో పెట్టుకొని విద్యారంగానికి అధిక బడ్జెట్ కేటాయించి విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి కొర్ర సైదానాయక్, పట్టణ కార్యదర్శి మూడవత్ జగన్‌నాయక్, వీరన్న, పుట్ట సంపత్, తరుణ్, ఉపేందర్, శ్రీకాంత్, కోటేష్, శ్రీను, అకిల్, మహేష్, వంశీ, మని తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ భూములు కాపాడాలని అర్డీఓకు వినతి

*మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 12 ప్రభాతవార్త*

ప్రభుత్వ భూములు కాపాడాలని ఎంసిపిఐయూ జిల్లా కార్యదర్శి వస్కుల మట్టయ్య అన్నారు. జిల్లా కమిటి అధ్వర్యంలో సోమవారం మిర్యాలగూడ అర్డీఓ చెన్నయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములను రక్షించాలని, పేదలు వేసుకున్న గుడిసె స్థలాలకు పట్టాలు ఇవ్వాలని, జీఓ నెం:58ని అమలు చేయాలని, అర్హులైన పేదలందరికి డబల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలన్నారు. ధరణి పోర్టల్ ద్వారా రైతులకు ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను సరిచేసి హక్కుదారులందరి పేర్లను రికార్డులో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యురాలు సైదమ్మ, గోపి, మోహన్‌నాయక్, వెంకన్న, చంద్రకళ, కాశీ, బంగారి, గురవయ్య, వీరయ్య, శ్రీను, మారయ్య, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన పడాల

*బొమ్మలరామారం, డిసెంబర్ 12 ప్రభాతవార్త :*

ఆంధ్రప్రభ విలేకరి గూదె బీరుమల్లయ్య మాతృమూర్తి ఇటీవల మృతిచెందడంతో ఆమె కుటుంబాన్ని ఆలేరు మాజి మార్కెట్ కమిటి చైర్మన్, బిజెపి రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్, రాజు గౌడ్, సంతోష్‌రెడ్డి, డాక్టర్ పాండు, కుంటి నర్సింహ, బరిద మహేష్, నర్సింహులు, రాజు నాయక్ పాల్గొన్నారు.



## అర్‌బీఎస్‌కె అధ్వర్యంలో హెల్త్ క్యాంప్

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 12:*



హాలియా మున్సిపాలిటీలోని జెడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాలలో అర్‌బీఎస్‌కె అధ్వర్యంలో సోమవారం హెల్త్ క్యాంప్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలోని 9, 10వ తరగతిలోని 120 మంది విద్యార్థులకు డాక్టర్ గాలి రాంబాబు పర్యవేక్షణలో అరోగ్య పరీక్షలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు అరోగ్య సంరక్షణ సూత్రాలు సూచనలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఫిరోజ్, నాగేశ్వర్‌రావు, రవీందర్, పద్మావతి, అరోగ్య సిబ్బంది రజిత, లలిత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణరెడ్డిని పరామర్శించిన మాజీ సీఎల్‌పీ నేత



*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 12:*

అనుముల మండల వైస్ ఎంపీపీ మాలే అరుణ భర్త, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలే సత్యనారాయణరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలు కావడంతో మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి మంగళవారం అస్పత్రిలో పరామర్శించారు. ఈసందర్భంగా అయన అరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మాజీ సర్పంచ్ జటావత్‌స్వామినాయక్ ఇటీవల గుండె చికిత్స చేయించుకోవడంతో అయన స్వగృహంలో పరామర్శించారు. అయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి కాకునూరి నారాయణగౌడ్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, గౌని సుధారాణిరాజారమేష్, పొదిల కృష్ణ, పగడాల నాగరాజు, బొంగరాల ఏసురాజు, పిల్లి అంజనేయులు, పాండునాయక్, మందా నరేందర్‌రెడ్డి, వర్కాల శ్రీనివాస్‌రెడ్డి, వర్కాల మల్లారెడ్డి, నకిరేకంటి సైదులు, హరి, నర్సింహా, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌కు అభినందనల వెల్లువ



*త్రిపురారం, డిసెంబర్ 12 ప్రభాతవార్త*

నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులుగా రెండోసారి ఎన్నికైన కేతావత్ శంకర్‌నాయక్‌ను పార్టీ శ్రేణులు, అభిమానుల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం త్రిపురారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మూడిమాల బుచ్చిరెడ్డి, ఎంపిపి అనుముల పాండమ్మ అధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పటిష్టతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. సిఎల్‌పి మాజీ నేత కుందూరు జానారెడ్డి నాయకత్వంలో పార్టీ పటిష్టతకు కార్యకర్తలందరు కృషి చేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు చిలుముల శ్రీను, పట్టణ అధ్యక్షుడు అనుముల వెంకట్‌రెడ్డి, నాయకులు తదితరులున్నారు.

# పారిశుధ్య కార్మికులను గౌరవించాలి

**కరోనా సమయంలో వారు అందించిన సేవలు మరువలేనివి**

**క్యాన్సర్ వ్యాధికి కారణమైన ప్లాస్టిక్‌ను వాడడం మానివేయాలి**

*సూర్యాపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త:* వార్డును పరిశుభ్రంగా వుంచడానికి మున్సిపల్ పారిశుధ్య కార్మికులు నిరంతరం కృషి చేస్తున్నారని, కరోనా సమయంలో వారు అందించిన సేవలు మరువలేనివని, వార్డు ప్రజలు వారిని గౌరవించాలని 17 వ వార్డు కౌన్సిలర్, యువజన నాయకులు చింతలపాటి భరత్ మహాజన్ అన్నారు. సోమవారం నాడు చింతలచెరువు 17 వ వార్డులో జరిగిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సత్యనారాయణ రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. చింతలచెరువులో ఇంటింటికి తిరిగి ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్డులో పారిశుధ్య పనులు, మంచినీటి సరఫరా, చెత్త సేకరణ బాగుందని వార్డు ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్ మాట్లాడుతూ శివారు ప్రాంతం, నిరుపేదలు, దళితులు ఎక్కువగా నివసించే 17 వ వార్డు అంబేద్కర్ నగర్, చింతలచెరువు, భగత్ సింగ్ నగర్ లలో వార్డు అభివృద్ధి కొరకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి సహకారంతో నూతన పాలకమండలి ఏర్పడిన రోజు నుండి నిరంతరం కృషి చేస్తున్నట్లు చెప్పారు. వార్డులో ప్రతి రోజూ పారిశుధ్య పనులు జరిగే విధంగా పర్యవేక్షణ



చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు అదేవిధంగా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఆసరా పెన్షన్ల పంపిణీ కేంద్రం, అంగన్ వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ద్వారా పేదలకు సేవలు అందుతున్నాయని చెప్పారు. ప్లాస్టిక్ వాడకంతో క్యాన్సర్ వ్యాధి వస్తుంది కాబట్టి ప్రతి ఒక్కరూ చేతి సంచులు వాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి, మున్సిపాలిటీ ఎస్ ఐ సారగండ్ల శ్రీనివాస్, ఆర్ పిలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# శిక్షణ కేంద్రం ద్వారా క్రీడాకారులను తీర్చిదిద్దాలి: ఎమ్మెల్యే

*కోదాడ రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త*



కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ భాధ్యతలు చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కోదాడ క్రీడాకారులు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కోదాడ కబడ్డి శిక్షణా కేంద్రానికి కోచ్‌గా ఎంపికైన నామా నాగేశ్వరరావును ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శిక్షణా కేంద్రాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కోచ్‌గా గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున కూడా తమ పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. కోచ్ నర్సింహారావు మాట్లాడుతూ జనవరి నెలలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రో కబడ్డి ప్రీమియర్ లీగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో విజేతలకు లక్ష రూపాయలు, రూ. 75 వేలు, రూ. 50 వేలు నగదు బహుతులను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ క్రీడాకారులు వేనేపల్లి శ్రీనివాసరావు, క్రీడాకారులు లింగరాజు, సంతోష్‌కుమార్, తులసీరామ్, ఉపేందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

*కోదాడ రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త*



మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామంలోని దళితవాడలో నూతనంగా నిర్మాణం చేపట్టిన సిసి డ్రైనేజి పనులకు సోమవార ం ఎంపిపి కవితారెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే సహాయ సహకారాలతో మండల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. పనుల నాణ్యతా విషయంలో రాజీపడవద్దని సూచించారు. గ్రామాల సమగ్రాభివృద్దే లక్ష్యమని, గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, ప్రజలంతా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాముల మస్తాన్, ఉపసర్పంచ్ అన్నెం బుచ్చమ్మ వెంకట్‌రెడ్డి, అన్నెం వెంకటరెడ్డి, అన్నెం అంజిరెడ్డి, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఆవోపా ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు

*కోదాడ రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త*

ఆవోపా కోదాడ గార్డెన్ పార్టీని ఘనంగా నిర్వహించారు. ఆవోపా కోదాడ అధ్యక్షుడు ఇమ్మడి రమేష్‌ను ఎండిఆర్‌టి వరుసగా ఆరుసార్లు సాధించినందుకు గాను ఘనంగా సత్కరించారు. కిట్స్ కళాశాల విద్యార్థినిల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సేవ, స్కాలర్‌షిప్‌ల ద్వారా చదువుకు ఆర్థిక సాయం చేయుటమే ఆవోపా ప్రధాన లక్ష్యమని విశ్రాంత ప్రిన్సిపాల్ పోతుగంటి నాగేశ్వరరావు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆవోపా ప్రధాన కార్యదర్శి చారుగంటి రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కందిబండ వెంకటేశ్వరరావు, కోశాధికారి శ్రీనివాసరావు, స్వామి శ్రీనివాస్, లోకేష్, కృష్ణప్రసాద్, రమణ, రామారావు, వంగవీటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

*కోదాడ టౌన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త*

అంగన్వాడీల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లుగా, ఆయాలుగా నూతనంగా




నియామకమైన వారికి నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ భాధ్యతలు స్వీకరించిన అంగన్‌వాడీ కార్యకర్తలు అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలన్నారు. మాతా శిశు సంరక్షణ కోసం ప్రభుత్వం కట్టుబడి ఉ ందన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా అందించే సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించాలన్నారు. ప్రభుత్వం అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు భారీ సంఖ్యలో నోటిఫికేషన్లు జారీ చేసి భర్తీ చేస్తుందన్నారు. నిరుద్యోగ యువతకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందన్నారు. నూతనంగా ఉద్యోగాలు పొందిన వారు ఎమె ్మల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవితారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, మండల పార్టీ అధ్యక్షుడు కాసాని శ్రీనివాస్, సర్పంచ్‌లు ఈరమ్మ, కౌన్సిలర్ లలిత, సీడీపీవో విజయ చంద్రిక, శ్రీవాణి, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# యాదగిరిశుని దర్శించుకున్న అఘోర

*యాదగిరిగుట్ట , డిసెంబర్ 12 ప్రభాతవార్త:*

యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని సోమవారం గజేంద్ర గోస్వామి అఘోర దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు .అఘోర గజేంద్ర గోస్వామి వెంట సాధువులు ఉన్నారు .ఆలయ అధికారులు ఈ సందర్భంగా స్వాగతం పలికారు. ఆలయ అభివృద్ధి వివరాలను తెలిపారు. ప్రధాన అర్చకులు ఆశీర్వచనాలు చేశారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అఘోరా మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాణం అద్భుతంగా ఉందని అన్నారు.

# డ్రంకన్ కేసులో ఇద్దరికీ జైలు మరియు జరిమానా

**11 మందికి రూ.15500-/ జరిమానా**

*సూర్యాపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త:*



రోడ్డు ప్రమాదాల నివారణ, నేరాల నివారణలో భాగంగా నిత్యం వాహనాల తనిఖీలు నిర్వహించాలన్న జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఐపీఎస్ ఆదేశాల మేరకు డిఎస్పి నాగభూషణం పట్టణ సిఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రతిరోజు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ నరేష్. ఈ తనిఖీలలో భాగంగా మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న 13 మందిని పట్టుబడి చేసి సూర్యాపేట కోర్టు నందు ప్రవేశపెట్టగా జిల్లా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీ శ్యాంసుందర్ రావు ఇద్దరికీ ఒక్కరోజు జైలు మరియు 2000 రూపాయల జరిమానా మరో 11 మందికి జరిమానా, మొత్తం 15,500 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పును ఇచ్చినారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం అనేది ప్రమాదకరం అని వాహనదారులు గుర్తించి మద్యం మత్తులో వాహనాలు నడపడం మానుకోవాలని ట్రాఫిక్ ఎస్సై నరేష్ తెలిపినారు.

# షార్ట్‌సర్క్యూట్‌తో ఆర్టీసి బస్సులో మంటలు

*కోదాడ రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త*



హైద్రాబాద్ నుండి విజయవాడకు వెళ్తున్న బిహెచ్ఈఎల్ డిపోకు చెందిన సూపర్ లగ్జరీ బస్సులో షార్ట్‌సరూ ్క్యట్ కారణంగా దట్టమైన పొగలు వ్యాపించాయి. గమనించిన బస్సు డ్రైవర్ శివారెడ్డి వెంటనే అప్రమత్తమై బస్సును పట్టణంలోని శ్రీనివాస్ థియేటర్ ఎదురుగా గల ప్రధాన రహదారిపై నిలిపివేసి ప్రయాణీకులను దించి వేరొక బస్సులో విజయవాడకు పంపించారు. ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదని తెలిపారు. కాగా బస్సును మరమ్మత్తుల నిమిత్తం కోదాడ ఆర్టీసి డిపోకు తరలించారు.

# సైదానాయక్ డాక్టరేట్ అందుకోవడం అభినందనీయం

*కోదాడ టౌన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త*

నవచైతన్య యూత్‌ను ఏర్పాటు చేసి స్థానిక యువకులతో కలిసి ఎన్నో అభివృద్ధి పనులను చేసి, గిరిజన హక్కుల కోసం పోరాడి హక్కులను సాధించుకోవడంలో ఆయన ఎంతో ఉందని, సేవాలాల్ సేన గిరిజనులు ఆర్థికంగా, విద్యా వ్యవస్థలో ముందు ఉండేలా కృషి చేస్తున్న సైదానాయక్‌ను పొట్టి శ్రీరాములు తెలుగు విశ ్వవిద్యాలయం కీర్తి పురస్కారం అందజేయడ ం, న్యూ ఢిల్లీ మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డు డాక్టరేట్‌తో ఘనంగా సత్కరించడం తమకెంతో సంతోషంగా ఉందని సైదానాయక్ గ్రంధాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బర్మావత్ బాలాజినాయక్, ప్రధాన కార్యదర్శి మాలోతు రవినాయక్‌లు హర్షం వ్యక్తం చేశారు.

# మాజీ సైనికుల సంక్షేమానికి నిరంతర కృషి

**..... విద్యుత్‌శాఖ మంత్రి జి. జగదీశ్‌రెడ్డి**

నల్లగొండ కలెక్టరేట్,12డిసెంబర్,(ప్రభాతవార్త):

దేశ భద్రత, రక్షణలో విధులు నిర్వర్తించి అమరులైన సైనిక కుటుంబాలకు మాజీ సైనిక కుటుంబాలకు సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు మానవీయ కోణంలో తనవంతుగా నిరంతరం సహకారం అందిస్తున్నారని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.సోమవారం నల్లగొండ పట్టణంలోని పానగల్ రోడ్డులో గల రేణుకా ఎల్లమ్మ ఆలయ సమీపంలో ఒక కోటి 75లక్షల రూ. వ్యయంతో నూతనంగా నిర్మించన ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి కార్యా



లయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దేశ రక్షణలో ఉన్న సైనికులకు అండగా ఉండటంతో పాటు వారి ఇబ్బందు లలో సంపూర్ణ సహకారం అందిస్తున్నారని తెలిపారు. మాజీ సైనికులు తమ సమస్యలను మా దృష్టికి తీసుకువస్తే పరిష్క రించేందుకు కృషి చేస్తామని మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. ఈ కార్య క్రమంలో జెడ్‌పి చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ రమేష్, ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి మక్బూల్‌అహ్మద్, ఎక్స్ సర్వీస్‌మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్‌రావు, అధ్యక్షులు బండారి నరసింహ, యాదాద్రి భువన గిరి జిల్లా ప్రెసిడెంట్ చంద్రశేఖర్, అధ్యక్షులు బండారి నరసింహ, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రెసిడెంట్ చంద్రశేఖర్, ఉపా ధ్యక్షులు కొమ్ము కోటేష్; జాయింట్ సెక్రటరీ నల్లగొండ సుదాకర్, సతీష్‌రెడ్డి, సమీర్, భిక్షపతి, బాస్కర్, కిరణ్, బాలయ్య, రామ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కెసిఆర్‌తో గ్రామాల అభివృద్ధి

**.... దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్**

కొండమల్లేపల్లి,12డిసెంబర్,(ప్రభాతవార్త):

సిఎం కెసిఆర్‌తోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని దేవరకొండ శాసనసభ్యులు,టిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం మన ఊరు, మన ప్రభుత్వ పథకాలు కార్యక్రమంలో భాగంగా నేరేడుగొమ్ము మండలం చిన్నమునిగల్ గ్రామంలోని వైజాక్ కాలనీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గ్రామాలలో ప్రజలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని‌అన్నారు. ప్రతి నెల పల్లె ప్రగతికింద నిధులు మంజూరు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. సిఎం కెసిఆర్ వచ్చాక వ్యవసాయానికి ఉచిత కరెంట్, రైతుబంధు,రైతు భీమా, ఆసరాపెన్షన్లు, ఆడపిల్లల పెండ్లికి కళ్యాణ లక్ష్మి,షాదీముబారక్, కెసిఆర్‌కిట్ , తదితర



సంక్షేమ పథకాలు అందిస్తున్నారని వివరించారు. అంబ భవాని, కంబాలపల్లి , పోగిళ్ల లిప్పుతో నేరేడు గొమ్ము ,చందంపేట మండలాలు సస్య శామలం కావడం జరుగుతుందని అన్నారు. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంఅని అన్నారు.ఈ కార్య క్రమంలో ఎంపిపి బాణావత్ పద్మహన్మ నాయక్, జెడ్‌పిటిసి కేతావత్ బాలు,పిఎసిఎస్ చైర్మన్ ముక్కమల బాలయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షులు లోకసాని తిరుపతయ్య, వైస్‌ఎంపిపి ఆరేకంటి రాములు, ఎంపిటిసి వాంకునవత బిక్కు, సర్పంచులు దూద బావోజి,కేతావత్ జంకు సోమ్లా నాయక్, మాజీ మార్కెట్ డైరెక్టర్ వాడిత్యాబాలు,పల్స వెంకటయ్య, బైరెడ్డి కొండల రెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ, బషీర్, పంబల అంజయ్య,కోఆప్షన్ సభ్యులుపాషా,లావుడ్య రమేష్,ముక్కమల సాయన్న, వంకూనవత్‌నాగు నాయక్,భరత్, చెన్న నాయక్, దేవుడు, లచ్చన్న, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**- ఎమ్మెల్యే సైదిరెడ్డి**

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 12 ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు అత్యధిక నిధులు కేటాయిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ నిధుల నుండి లింగగిరి, అమరవరం, బూరుగడ్డ, కరక్కాయలగూడెం, హుజూర్‌నగర్ బాలుర, బాలికల పాఠశాలలకు మంజూరైన సైన్స్ పరికరాలను సోమవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేతుల మీదుగా ఆయా పాఠశాలల హెచ్‌ఎంలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమె ల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ విద్యా ర్థులు సైన్స్ ల్యాబ్‌లను ఉపయోగించుకొని పాఠశాల స్థాయిలోనే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని నైపుణ్యాలుపెంపొందించుకోవాలన్నారు. మన బడి, మన బస్తీ కార్య క్రమం ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునీకరణ, మౌలిక వసతులు కల్పించడంతోపాటు రాష్ట్రవ్యా ప్తంగా 1000కి పైగా గురుకులాలు, 500లకు పైగా కెజిబివి పాఠశాలలు, 200పైగా మోడల్ పాఠశాలలు ఏర్పాటు చేసి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా



విద్యార్థులకు నాణ్యమైన బోధన అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్‌లు కరా్నటి అంజిరెడ్డి, గుజ్జుల సుజాత అంజిరెడ్డి, సలీమా రంజాన్, కీతా జయమ్మ ధనమూర్తి, ఎంపిటిసిలు వల్లభనేని విజయలక్ష్మి, రణపంగు కాశమ్మ, ప్రధానోపాధా ్యయులు పెనుగొండ శ్రీనివాస్, మల్లెల ఉదయశ్రీ, నలబోలు శ్రీనివాసరెడ్డి, అబ్దుల్ లతీఫ్, బీరం శ్రీనివాసరెడ్డి, నర్సయ్య, శ్రీనివాస్, ప్రభాకర్‌రావు, వసంతరావులు పాల్గొన్నారు.

# సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించాలి

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 12 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలో సిసి కెమెరాల ఏరా ్పటుకు దాతలు సహకరించాలని ఏఎస్ఐ వెంకటరెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిసి కెమెరాల ఏరా ్పటుకు రూ.1 లక్ష 20 వేలు, వెజిటబుల్‌మార్కెట్ యజమాని కిష్టపాటి సైదిరెడ్డి రూ.20 వేలు సోమవారం ఎస్ఐ వెంకటరెడ్డికి అందజేశారు. సిసి కెమెరాల ఏరా ్పటుతో నేరాలు నియంత్రించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పొలిశె ట్టి లక్ష్మి నర్సింహారావు, కుక్కడపు కోటేశ్వరరావు, కిష్టపాటి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

చండూరుటౌన్,12డిసెంబర్,(ప్రభాతవార్త):



ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని,అన్ని వర్గాలవారికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు చండూరు పట్టణంలోని భవాని ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఎమ్మెల్యే 158మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ సిఎం కెసిఆర్ పాలనలో రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పద కాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, అన్నివర్గాల అభివృద్దే ధ్యేయంగా టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, మండల అధ్యక్షుడు పాటల వెంకన్న, మార్కెట్ కమిటి చైర్మన్ గుర్రం మాదవి వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్‌లు అన్నెపర్తి శేఖర్, కోడి వెంకన్న, చిలుకూరు రాధిక శ్రీనివాస్,టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథ,గోటి చంద్రశేఖర్; సంగేపు శ్రీనివాసులు, పున్న సైదులు, వివిధ శాఖల అధికారులు, ఎఫ్ఎస్‌సి ఎస్ వైస్ చైర్మన్ గుండమల్ల శ్రీనివాసులు, జెడ్‌పిటిసి కర్నాటి వెంకటేశం, సర్పంచులు నందికొండ నరసింహారెడ్డి,పల్ల వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# హరితాహారం ఓఎస్‌డిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్

నల్లగొండ కలెక్టరేట్,12డిసెంబర్,(ప్రభాతవార్త):



నల్లగొండకు విచ్చేసి ముఖ్యమంత్రి కార్యాలయ హరితాహారం ఓఎస్‌డి ప్రియాంక వర్గీస్ సోమవారం పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# షీటీం సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**..... షీటీం ఎస్ఐ బి.మోహన్**

అడవిదేవులపల్లి ,12డిసెంబర్,(ప్రభాతవార్త):



మహిళలు ,విద్యార్థినిలు షీటీం సేవలు సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ షీటీం ఎస్ఐ బి.మోహన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కళాకారులచే షీటీం సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అడవిదేవులపల్లి పోలీస్ వారి సహకారంతో చైల్డ్‌లైన్ 1098 ఆధ్వర్యంలో ఈ కళాబృందం సైబర్‌క్రైం,బాల్యవివాహాలు, చైల్డ్ లేబర్‌వంటి అంశాలపై అవేర్‌నెస్ ప్రోగ్రాం నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో షీటీం ఎస్‌ఐలు కవిత,భిక్షం, అడవిదేవులపల్లి ఎస్ఐ లక్ష్మణ్,ఏఎస్ఐ ఉమా మహేశ్వర్‌రావు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బాస్ అలీ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.